జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 18 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 41 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

**రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా**

**గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం**

న్యూఢిల్లీ,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును

మిగతా1 2లో..

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం నుంచీ ఏకబిగిన పెరుగుతూ పోయాయి. ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ, సూచీలు స్వల్ప నష్టాల్లో ఉన్నా.. తర్వాత నుంచి భారీగా పరుగులు పెట్టాయి. ఒక దశలో నిఫ్టీ 23,861 పాయింట్ల దగ్గర గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 78, 566 పాయింట్ల గరిష్టానికి వెళ్లింది.

మిగతా 2లో..

# రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

## మెట్రోకు రూ. 11,693 కోట్లు రుణమివ్వండి

## జైకా ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ

హైదరాబాద్,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు– ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను

మిగతా 2లో..



## వేయికోట్ల పెట్టుబడి

**జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం**

**వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి**

**ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం**

**సీఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ**

**సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందం**

**కొత్త ఉత్పత్తులపై ఆసక్తిగా తెలుసుకున్న సిఎం**

హైదరాబాద్,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ–లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం–టె–ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు– ఇతర మల్టీ నేషనల్

మిగతా 2లో..

## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్–1 నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్–1 నియామక ప్రక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్




కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు– తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి–కై–న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ–జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

# బీజేపీని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం

- కేసులతో కాంగ్రెస్ అగ్రనేతలను ఇరికించేయత్నం
- ఈడి కార్యాలయం ముందు ధర్నాలో మీనాక్షి నటరాజన్
- కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది
- అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు
- 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క
- రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు
- మోడీ తీరుపై మండిపడ్డ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్
- ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా





హైదరాబాద్,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): బీజేపీని ఓడగొట్టడమే మా లక్ష్యం అని కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పారు. నేషనల్ హెరాల్డ్ కేసు చార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు– తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తప్పుడు వ్యవహారాలపై పోరాటం చేస్తుందని ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి తగిన సందేశాన్ని పంపినట్లు ఆమె తెలిపారు. మోడీ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చింది. ఇప్పుడు దేశంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం ప్రజల మదిలో పెరిగిందన్నారు. కుంభమేళా సందర్భంలో కూడా కుల వివక్ష చూపించారని మండిపడ్డారు. హిందూ రాష్ట్రంలో పేద గుడిసెలో నివసించే ప్రజలను చెత్త వేసేదగ్గర, డంపింగ్ యార్డ్ వద్ద ఉంచుతారు. ఈ సమయములో వారు హిందువులా కాకుండా మానవత్వాన్ని కోల్పోతారని ఆమె అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడినప్పుడు,

మిగతా 2లో..



## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

### చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి

### పూర్తి వివరాలకు వారం సమయం కోరిన ప్రభుత్వం

న్యూఢిల్లీ,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు–,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన

మిగతా 2లో..

## ఎమ్మెల్యేలకు కేటాయించిన భూములు స్వాధీనం

**పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్ నిర్మిస్తాం**

**ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమమెల్యలేఉ, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల

మిగతా 2లో..

## కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

**పోస్టులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్**

హైదరాబాద్,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

మిగతా 2లో..

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకులేదు

### ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధంగా ఉన్నారు

### సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి

### ఆయారామ్.. గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

### ఇందిర నుంచే ఫిరాయింపుల దుర్మార్గం

### మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ– లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ

మిగతా 2లో..



## భూభారతితో ప్రతి రైతుకు భద్రత

- గతంలో ధరణిలో అనేక మోసాలు
- లోపాలు సరిదిద్ది పారదర్శక చట్టం తెచ్చాం
- భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

నారాయణపేట,ఏప్రిల్17(ప్రజాజ్యోతి): ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పొంగులేటి అన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే

మిగతా 2లో..



# సంపాదకీయం

## గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళ‌సై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది. కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశరించింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు- పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

## భూభారతితో ప్రతి రైతుకు భద్రత

మొదటిపేజీ తరువాయి..

చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు



చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేదని పొంగులేటి అన్నారు. అయితే నాటి ధరణికి, నేటి భూభారతికి పోలికే లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పథకాల అమలును ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ధరణిలో సమస్యలున్నాయి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. ధరణిని అడ్డం పెట్టు-కుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలు కొల్లగొట్టిందని ఆరోపించారు. భూ భారతితో సమస్యలు తీరుస్తామన్నారు పొంగులేటి శ్రీనివాస్. ఒక్క పైసా చెల్లించకుండానే భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భూ సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో నాలుగు మండలాలు పైలట్ ఎంపిక చేసాం. మద్దూరు నేలకొండపల్లి ములుగు కామారెడ్డి జిల్లా కలెక్టర్లు అన్నీ మండల పర్యటించి భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగతా 28 జిల్లాలో పైలట్ మండలాలుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 2న నాలుగు పైలెట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు. మోడల్ మండలాల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేయికోట్ల పెట్టుబడి

మొదటిపేజీ తరువాయి..

కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు- వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు--ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ- ఏర్పాటు- చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

మొదటిపేజీ తరువాయి..

అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు-. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు-, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు- డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు.

ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్దమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు- ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి



విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటు-వంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు-వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణాత్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## బీజేపీని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం



మొదటిపేజీ తరువాయి..

కేంద్రం వారిని ఈడీ కేసులతో వేధించడంతో పాటు విచారణలు పెట్టి హరితమైన పరిస్థితులను తయారు చేస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన , ఎస్సీ వర్గీకరణలాగా రాహుల్ గాంధీ దేశమంతటా ఇదే విధానం కోరుకుంటు-న్నారని ఆమె తెలిపారు. ఈ దేశంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయం అందించాలంటే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. నేషనల్ హెరాల్డ్, ఒక నాన్ ప్రాఫిట్ సంస్థగా, అవినీతి లావాదేవీలు జరపలేదని చెప్పడం వాస్తవమేనని, కానీ ఈడీ మాత్రం మనీలాండరింగ్ కేసులు ఎక్కించేసిందని ఆమె మండిపడ్డారు. ఇటు-వంటి పరిస్థితులు గతంలో కూడా ఉండే, అప్పట్లో ఇందిరా గాంధీ పోరాటం చేశారు. ఇప్పుడు మన వంతు అని ఆమె వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉంటు-న్నారు? ఆయన ట్రంప్ స్నేహితుడే కదా. అయితే, ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే మోడీ ఎందుకు మాట్లాడకుండానే ఉంటారు? అని ఆమె ప్రశ్నించారు. ధనికుడు అయినా, పేదుడు అయినా, వారి ఓటు- విలువ ఒక్కటే అని, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, కొత్త నినాదంతో ముందుకు సాగాలన్నారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా పోరాటమని ఆమె ఉద్ఘాటించారు. కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జీషీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్య్ర ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంఇక దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జిషీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ- దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకులేదు

మొదటిపేజీ తరువాయి..

తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్‌ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ఎ కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ...ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయా రామ్.. గయా రామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది

## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్లు

మొదటిపేజీ తరువాయి..

మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 1508.91 పాయింట్లు- (1.96 శాతం) లాభంతో.. 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయిం(1.77శాతం) లాభంతో.. 23,851.65 పాయింట్ల వద్ద నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ 1,172.45 పాయింట్లు- పెరిగింది. ఆటో, ఫార్మా, ఫైనాన్షియల్ కంపెనీ స్టాక్స్ భారీ ర్యాలీ తీశాయి. దాదాపు 2340 షేర్లు ఇవాళ పుంజుకోవడం విశేషం. 1468 షేర్లు క్షీణించాయి. 149 షేర్ల విలువలో ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉన్నాయి. టెలికాం, ÷ఖ బ్యాంక్, ఆయిల్ గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ 1-2 శాతం పెరిగాయి. అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇఊ÷ూ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. భారతీ ఎయిర్-టె-ల్, ఒఈఒఈఒ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించగా, విప్రో, హీరో మోటోకార్ప్, -టె-క్ మహీంద్రా, కోల్ ఇండియా ఇంకా ఓ÷ఔ స్టీల్ నష్టపోయాయి.

## ఎమ్మెల్యేలకు కేటాయించిన భూములు స్వాధీనం

మొదటిపేజీ తరువాయి..

సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటు పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు- చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ-హబ్‌ను ఏర్పాటు- చేస్తామన్నారు. వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ-జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

మొదటిపేజీ తరువాయి..

చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీ-చర్స్ జేసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్ట్ టీ-చర్లు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని, తమ కుటు-ంబాలను పోషించలేని దుస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అందుకే చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటి-కై-నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమ హామీలను నిలబెట్టు-కుని యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. లేకపోతే, తమ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కోతులకు పండ్లు పంపిణీ

- శ్రీ బుగ్గ క్షేత్ర రాజరాజేశ్వర స్వామి దేవాలయం వద్ద నిర్వాహణ





**బెల్లంపల్లి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలోని దాతలు పోతరాజుల తిరుపతి, ఫ్రూట్ షాప్ కోట వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్ సహకారంతో శ్రీ బుగ్గ రాజ రాజేశ్వర దేవాలయం వద్ద ఉన్న అడవి ప్రాంతంలోని కోతులకు అరటి పండ్లు, పల్లీలు, అంగూర్లు, పుట్నాలు, పుచ్చకాయలు పలు రకాల పండ్లను గురువారం రోజున సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ద్వారా వాటి వద్దకు తీసుకెళ్లి ఆహారముగా మూగజీవాలకు పెట్టడం జరిగిందని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఇంత మంచి పుణ్య కార్యక్రమానికి సహకరించినటువంటి దాతలకు సేవా ట్రస్టు ద్వారా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ దాతలు పోతరాజుల తిరుపతి, సేవకులు అనిల్, ఉషారాణి, శ్రావణి, శ్రీనిధి, మోక్షిత్ పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయం ముందు సిసి రోడ్డు పనులు ప్రారంభం





**బెల్లంపల్లి, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల్ జిల్లా:బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ పనులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవం చేసిన తాహాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ ఎంపీడీవో శ్రీనివాస్‌లు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి తాండూరు మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ కడారి రత్నాకర్ రావు పంచాయతీరాజ్ ఏఈ సాయిలత రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మ ఐ ఎన్ టి సి బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ నాయకులు పుట్ట శ్రీనివాస్ మోమిన్ సిద్ధం అశోక్ చందనాల రవి మార్శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్. ఆర్. ఎస్. రుసుము చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో భాగంగా లే-అవుట్ లేని భూముల క్రమబద్ధీకరణ కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో ఎల్. ఆర్. ఎస్. రుసుము వసూలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 30వ తేదీ లోగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, రుసుము చెల్లించిన వారికి ప్రొసీడింగ్స్ అందజేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు రుసుము వసూలుపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారుల నుండి ఎల్.ఆర్.ఎస్. రుసుము వసూలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు రుసుము పూర్తి స్థాయిలో చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, రుసుము వసూలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడపై అవగాహన కార్యక్రమం

**వాంకిడి, ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి) :** వాంకిడిమండలం లోని ఖమన గ్రామం లోగురువారం గొల్లగూడ అంగన్వాడీ కేంద్రం లో సాలెగూడ, జంబూల్ దరి, లక్ష్మి పూర్, బెస్త వాడ, తెలివాడఖమన (1 )టీచర్స్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించరు. ఈ అంగన్వాడీ టీచర్స్మాట్లాడుతూ మాట్లాడుతూ పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణులు, పాలిచ్చే తల్లుల పోషకాహార లోపాలను తగ్గించడానికి వారి ఆరోగ్యాలను మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం పిల్లల జీవితంలో మొదటి వెయ్యి రోజులపై దృష్టి సారిస్తారాని, ఇది పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు అందించే పోషక పదార్థాలతో అందించే ఆహారాన్ని సద్వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ నిర్మల, పొచ్చు బాయి, సావిత్రి బాయి, రాజకుమారి, చంద్రకళ, పిల్లలు తల్లీలు ఆయలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండల పురోగతిపై సమీక్ష



**బెల్లంపల్లి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :** మండల పురోగతిపై గురువారం సమీక్ష సమావేశం ప్రజా పరిషద్ కార్యలయం తాండూర్‌లో మండల ప్రత్యేక అధికారి కే .అంజయ్య అధ్యక్షతన ఎజెండా అంశాలు శాఖల వారిగా మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులతో పురోగతి పై సమీక్షా సమావేశం నిర్వహించి ప్రజావాణి యందు వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వేసవి కాలము యందు త్రాగునీటి కొరత లేకుండా చూడాలని రేషన్ కార్డుల సర్వే త్వరిగా పూర్తి చేయాలని అంగన్వాడీ కేంద్రాల యందు పిల్లలకు గర్భిణి స్త్రీ లకు మరియు బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అంధించాలని ఉపాధి హామీ పతకములో భాగంగా ప్రతి ఒక అరుడైన కూలీకి ఉపాధి కల్పించాలని పని స్థలం లో కూలీలకు త్రాగునీరు నీడ వసతి ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీల యందు రోడ్ల మీద మురికినీటి కాలువలలో ఖాళీ స్థలాలలో చెత్త చెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు కొనసాగించాలని ప్రధాన మంత్రి విశ్వకర్మ దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్ యందు నమోదు చేయాలని ఆదేశించినారు ఇట్టి సమావేశం లో తాహాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ ఎంపీడీవో శ్రీనివాస్ ఎంఈఓ మల్లేశం ఎం పి ఓ అనిల్ కుమార్ ఐకెపి పూమా నాయక్ ఈజీఎస్ ఏటీఎం నంధ కుమార్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిపరంగానే గర్జించే సింహాలు.... మానవత్వంలో మదర్ థెరిస్సా వారసులు...

వృద్ధురాలిని రక్షించిన మంచిర్యాల పోలీసులు...





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** మతిస్థిమితం సరిగ్గా లేని ఓ వృద్ధురాలిని ఆదుకునేందుకు మంచిర్యాల పోలీసులు చూపిన వేగవంతమైన స్పందన మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ చర్యలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుళ్లు సత్యనారాయణ, రాజ్ కుమార్‌ల సేవా దృక్పథం ప్రశంసనీయంగా నిలిచింది. గురువారం జాఫర్‌నగర్ సాయిబాబా ఆలయం వద్ద దీన దుస్థితిలో తిరుగుతున్న 60 సంవత్సరాల వయసు గల వృద్ధురాలిని రామగుండం పోలీస్ కమీషనరేట్‌కి చెందిన సూపరింటెండెంట్ సంధ్య గమనించారు. వెంటనే ఆమె ఈ సమాచారాన్ని కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కల్వరి కుమార్‌కు తెలిపారు. సమాచారం అందుకున్న డాక్టర్ కుమార్, మంచిర్యాల సీఐ ప్రమోద్ రావును సంప్రదించారు. అయితే ఆయన అందుబాటులో లేకపోవడంతో ఎస్సై కిరణ్ కుమార్‌కు సమాచారం ఇచ్చారు. ఎస్సై స్పందనతో తక్షణమే కానిస్టేబుళు సత్యనారాయణ, రాజ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని బాధిత వృద్ధురాలిని క్షేమంగా తీసుకెళ్ళి వృద్ధురాలిని కాలేజీ రోడ్డులోని పాత శిశుమందిర్ సమీపంలోని కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమంలో చేర్పించి, సురక్షిత ఆశ్రయం కల్పించారు. ఈ ప్రక్రియ అంతా ఎంతో శ్రద్ధగా, బాధ్యతతో నిర్వహించిన కానిస్టేబుల్ సత్యనారాయణ, రాజ్ కుమార్‌ల మానవీయ వైఖరికి స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్వరి కుమార్ మాట్లాడుతూ: "ఇలాంటి నిరాశ్రయ వృద్ధులు, మతిస్థిమితం లేని వారు కనిపిస్తే నా సెల్ నంబర్లకు లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కి సమాచారం ఇవ్వండి. గత పది సంవత్సరాలుగా నా స్వంత ఖర్చులతో వారికి ఆశ్రయం కల్పిస్తున్నాను. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ప్రత్యేకమైన రోజులను ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మరింత అర్థవంతంగా మార్చుకోవచ్చు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కానిస్టేబుళ్లు సత్యనారాయణ, రాజ్ కుమార్ చేసిన కృషి ద్వారా ఓ మానవ జీవితానికి ఆశ నింపగలిగినందుకు, వారికి సమాజం తరఫున ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులు వృత్తిపరంగానే గర్జించే సింహాలు కానీ మానవత్వంలో మదర్ థెరిస్సా వారసులు అని పలువురు కొనియాడారు.

## జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తుల స్వీకరణ-పోటు రవీందర్రెడ్డి






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** 2025-26 విద్యా సంవత్సరానికి గాను రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాలల పథకం కొరకు అరత గల జూనియర్ కళాశాలల నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.సి. ఎస్.టి. బి.సి. ఈ.బి.సి. దివ్యాంగులు, మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించేందుకు గాను జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలను నూతనంగా ఎంపిక చేసేందుకు రెసిడెన్షియల్ వసతి కలిగిన విద్యాబోధనలో ఉన్నత ప్రమాణాలు కలిగి, పోటీ పరీక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతం కలిగిన రెప్యూటెడ్ జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల 5 సం?లకు సంబంధించిన అకడమిక్ ప్రొఫైల్తో పాటు ఆన్లైన్లో https://telanganaepass.cgg.gov.in వెబ్సైట్ ద్వారా తమ కళాశాల ఈ-పాస్ యూజర్ ఐడి, పాస్వర్డ్తో లాగిన్ అయి ఈ నెల 30వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆన్లైన్ ప్రతిని మే 1వ తేదీ సాయంత్రం 5 గంబబల లోగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. కళాశాల బి.ఐ.ఈ. అనుబంధ ధృవీకరణ, భవనం, వసతిగృహ వివరాలు, తరగతి గదులు, భోజనశాల, వసతిగృహ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వివరాలు సమర్పించాలని, కళాశాల అకడమిక్ రికార్డు, ఇంటర్మీడిట్ ఫలితాలలో కళాశాల ఉత్తీర్ణత 90 శాతం, మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు. ఐ.ఐ.టి./ జె.ఈ.ఈ. / ఎ.ఇ.ఇ.ఇ.ఇ./ ఎంసెట్ పోటీ పరీక్షలలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టీ వివరాలు, వారి అనుభవం వివరాలు, కళాశాల ల్యాబ్, గ్రంథాలయ వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎంపిక కాబడిన కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, పాకెట్ మనీ క్రింద 3 వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కాంగ్రెస్‌లో కయ్యాలు...!

- భగ్గుమన్న విభేదాలు... • మంత్రి పదవి నాకంటే నాకు..
- సిఎల్పీ సమావేశానికి సైతం డుమ్మా. • అలిగారా..లేక వద్దన్నారా...?
- మంత్రి పదవికి అర్హులు ఎవరనే చర్చ • మంత్రివర్గ విస్తరణ చేయకపోవడమే ఉత్తమం







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ రాజకీయం వేడెక్కింది. సాక్షాత్తూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు ముందే భగ్గుమన్న విభేదాలు. మంచిర్యాల జిల్లాలో తాజాగా జరిగిన ఒక సభలో సారీ ఫర్ ద డిస్టార్బెన్స్ అంటూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పలు ఆసక్తికర వాఖ్యలు చేసారు. ఆ పార్టీ ఈ పార్టీ తిరిగి వచ్చిన వారికి మంత్రి పదవి కట్టబెట్టాలని చూస్తే కుదరదని,పార్టీ కష్ట కాలంలో వున్నప్పుడు వదిలి వెళ్లి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని భావించి మళ్ళీ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వాళ్ళకి మంత్రి పదవి ఎట్లా ఇస్తారని అన్నారు. ఎన్నికల ముందు జిల్లాలో జరిగిన బట్టి విక్రమార్క పాదయాత్రకు సంఘీభావం తెలుపకుండా కనీసం ఖార్గె సభకు కూడా హాజరు కానీ వారికి మంత్రి పదవి అడిగే అరత ఎక్కడిదని అన్నారు. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీలోనే ఉంటా కానీ పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిత్వం నాది కాదని, కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి పదేళ్లు సహచర కాంగ్రెస్ కార్యకర్తలు ఇచ్చిన బలంతో నిరంతరం కష్టపడ్డానని అంతేకాకుండా ఇంద్రవెల్లి సభతో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చనని అన్నారు. పదేండ్లు కష్ట పడ్డ నాకు మీరిచ్చే బహుమతి ఇదేనా అంటూ అధిష్టానాన్ని ప్రశ్నించారు. ఒక కుటుంబం నా గొంతు నొక్కలని చూస్తున్నారని పరోక్షంగా గడ్డం కుటుంబాన్ని ఉద్దేశించి అన్నారు. ఒక గొంతు నొక్కాలని చూస్తే జిల్లాలో అనేక గొంతులు గళ మెత్తుతాయని, అదిలాబాద్ జిల్లా ఉద్యమాల ఖిల్లా అని అవసరమైతే మంత్రి పదవి కోసం మరో ఉద్యమానికి వెనకాడబోమని బహిరంగంగానే ఈ సభ నుండి మంత్రి వర్గ విస్తరణలో తనకు దక్కాల్సిన చోటు గురుంచి రాష్ట్ర అధిష్టానానికి ఒక హెచ్చరిక జారీ చేశారు. ప్రేమ్ సాగర్ రావు వ్యాఖ్యలపై గడ్డం కుటుంబం కూడా వెంటనే స్పందించింది. కాకా కుటుంబం అంటే సేవకు మారుపేరని, కాకా వెంకటస్వామి కుటుం బం పదవుల కోసం కాకుండా ప్రజాసేవకే పరిమితమై ఉంటుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఒక సందర్భంలో అన్నారు. చెన్నూరు నియోజకవర్గం శాసనసభ్యుడు వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పదవుల కోసం నేనెన్నడు పాకులాడలేదని పదవే కావాలంటే భారతీయ జనతా పార్టీలోనే కొనసాగితే కేంద్ర మంత్రి పదవి వచ్చేదని, పదవి కోసం కాకుండా ప్రజాసేవ కోసం రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పితేనే కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి వచ్చానని ఒక సందర్భంలో తెలియజేశారు. ఏది ఏమైనా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ లో వర్గ విభేదాలు మరోసారి రుజువయ్యాయి. మంత్రి పదవి నాకంటే నాకు అని పోటీ పడుతున్నారనే విషయం స్పష్టమైంది.

జిల్లాలో పరోక్షంగా ఒకరిపై ఒకరు చేసుకున్న వ్యాఖ్యలకు రాష్ట్ర అధిష్టానం గట్టిగానే మందలిచ్చి నట్టు అనిపిస్తుంది. మాటల తూటాలు సంధించుకున్న మరుసటి రోజే ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సీఎల్పీ సమావేశం కాగా జిల్లా నుండి ఏ ఒక్క ఎమ్మెల్యే హాజరు కాలేదు. కావాలనే డుమ్మా కొట్టారా లేక కాంగ్రెస్ పెద్దలు వద్దన్నారా అని జిల్లా ప్రజలు చెవులు కొరు క్కుంటున్నారు. అంతేకాకుండా మంత్రి పదవి ఎవరికి ఇస్తే బాగుంటుందని, అసలు మంత్రి పదవికి అరులు ఎవరని, పదవుల కోసం కాకుండా ప్రజాసేవ కోసం పరితపించేది ఎవరు అని గట్టి చర్చే కొనసాగుతున్నట్టు వినికిడి. రాష్ట్రంలో మంత్రి పదవి కోసం ఆశావాహులు చేస్తున్న లొల్లిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగానే స్పందించారు. గీత దాటితే ఊరుకునేది లేదని, మంత్రివర్గ విస్తరణలో తుది నిర్ణయం హై కమాండ్ దేనని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే మంత్రివర్గ విస్తరణ ఇప్పట్లో లేనట్టే అనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఒకపక్క రాజగోపాల్ రెడ్డి వ్యవహారం, మరోపక్క జిల్లాలో మంత్రి పదవి వ్యవహారం, ఇంకోపక్క కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం చూస్తే నిజమనే అనిపిస్తుంది. ఇలాంటి పరిస్థి తులలో మంత్రివర్గ విస్తరణ చేయకపోవడమే ఉత్తమమని రాష్ట్ర పెద్దలతో పాటు కేంద్ర పెద్దలు భావిస్తున్నారని పలువురి అనుమానం.

## సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ



**వాంకిడి, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఎనొలి గ్రామంలో డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు గారి సారథ్యంలో ఐదు లక్షల రూపాయతో మంజూరైన సిసి రోడ్ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురునులే నారాయణ. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు జాబోరే గణేష్ గారు, గ్రామ ఉపసర్పంచ్ బాపురావు, కాంగ్రెస్ నాయకులు రమేష్, పురుషోత్తం, ప్రకాష్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## నూతన బార్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా అధికారి నంద గోపాల్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో రెండు నూతన బార్‌లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కెజి నంద గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో ఒకటి, బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మరొక బార్ లైసెన్సు మంజూరికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. 2005 ఎక్సైజ్ నిబంధనల ప్రకారం గతంలో రాష్ట్రవ్యాప్తంగా మూతపడిన 25 బార్‌ల స్థానంలో కొత్త బార్‌లకు అనుమతి రాగా అందులో మంచిర్యాల జిల్లాకు రెండు బార్‌లకు అవకాశం కల్పించారు. ఆసక్తిగల దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఈ నెల 26వ తేదీలోపు కలెక్టరేట్‌లోని జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పని దినములలో అందజేయాలని సూచించారు. ఒక్క దరఖాస్తు ఫీజు లక్ష రూపాయలు తిరిగి చెల్లించబడదు అనే నిబంధనతో ఒక్కరే ఎన్ని దరఖాస్తులైనా చేసుకునే వీలుందన్నారు. మొత్తం వచ్చిన దరఖాస్తుల నుండి ఈ నెల 29న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ విధానం ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి ఉన్నవారు మరింత సమాచారం కొరకు https://tgbcl.telangana.gov.in వెబ్ సైట్‌లో లేదా 87126 58773,87126 58788, 87126 58785 నెంబర్లలో సంప్రదించండి.

## అదనపు వసూలు చేస్తున్న ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరాల అధికారికి బెల్లంపల్లి పట్టణం లోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారి పైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది అనంతరం ఎంసిపీఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో కొన్ని రోజుల నుండి అరవింద గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు 3 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని, 877 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ 880 రూపాయలు తీసుకొని చిల్లర డబ్బులు మూడు రూపాయలు ఇవ్వటం లేదని, అదేవిధంగా ఇన్స్పెక్షన్ చేయకుండా గ్యాస్ పైపు, రెగ్యులేటర్ పేరిట200 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని అదేవిధంగా ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ను ఫ్రీగా డెలివరీ చేయవలసి ఉండగా ఫ్రీగా డెలివరీ చేయడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి మూడు రూపాయలే కావచ్చు కానీ అది లెక్క చేస్తే నెలలో కొన్ని లక్షల రూపాయలు దోపిడీ చేస్తా ఉన్నారు సంబంధిత అధికారులు స్పందించి బెల్లంపల్లిలోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారి పైన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఇకపై ఇలాంటి సంఘటనలు పునవృతం కాకుండా చూడాలని అధికారులను కోరుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో(ఏఐఎఫ్డిడబ్ల్యు) అఖిల భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మీ పాల్గొనడం జరిగింది.

## పాత బకాయిలు పూర్తి చేసి బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలి: అదనపు కలెక్టర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో 2024-25 యాసంగి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, రైస్మిల్లర్లు పాత బకాయిలు పూర్తి చేసి బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి బాయిల్డ్ రైస్మిమిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న బియ్యంకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగు తుందని తెలిపారు. బాయిల్డ్ రైస్ మిల్లర్లకు గతంలో కేటాయించిన వరిధాన్యం లక్ష్యాలకు సంబంధించి పాత బకాయిలు లేకుండా పూర్తి చేయాలని, బ్యాంక్ గ్యారంటీలు వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలో ఈ సీజన్లో ధాన్యం కేటాయించడం జరుగదని తెలిపారు. ధాన్యం దిగుమతి ఎలాంటి కోతలు లేకుండా చేయాలని తెలిపారు. రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించే సమయంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట మండలంలో పిడుగుల బీభత్సం

– బ్రాహ్మణపల్లిలో పిడుగు పడి పాడి గేదె మృతి – బాపనపాడులో కొబ్బరి చెట్టుపై పిడుగు





**నాగర్ కర్నూల్,ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)** అచ్చంపేట మండలంలో బుధవారం రాత్రి పలు ప్రాంతాల్లో పిడుగులు పడ్డ సంఘటనలు చోటు చేసుకున్నాయి.అచ్చంపేట మండలం పరిధిలోని బాపనపాడు తండాలో బుధవారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం కురిసింది.గ్రామానికి చెందిన సభావత్ భగవాన్ ఇంటి ముందు ఉన్న కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది.ఆ సమయంలో పక్కన ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.–పిడుగు పడి పాడిగేదె మృతి :– అచ్చంపేట మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో వ్యవసాయ పొలంలో పిడుగు పడి పాడి పశువు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.

## మే 1న వేసవి క్రీడా శిబిరాలు ప్రారంభం



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** మే 1 నుండి 31 వరకు నారాయణపేట మిని స్టేడియంలో వేసవి క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డివైఏస్ ఓ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో ఉచిత శిక్షణ ఇస్తా జిల్లా యువతను క్రీడాకారులను జాతీయస్థాయిలో సీనియర్ క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. క్రీడా శిబిరాలలో వివిధ క్రీడాంశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు సీనియర్ క్రీడాకారులైతే వారి స్పోర్ట్స్ సర్టిఫికెట్ తో ఈనెల 22లోగా జిల్లా క్రీడా శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వారి అర్హతను బట్టి కోచులుగా ఎంపిక చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో వేసవి కరుణా శిధిరాలు నిర్వహిస్తారని దాదాపు పది శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం సాయంత్రం వేళల్లో శిక్షణ ఇస్తారని కబడ్డీ వాలీబాల్ ఫుట్బాల్ అథ్లెటిక్స్ కోకో నెట్ బాల్ తదితర అంశాలలో కోచుల ప్రవేశ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఇష్టారాజ్యంగా ప్రయివేటు పాఠశాలల నిర్వహణ

- రకరకాల పేర్లు పోస్టర్లతో తల్లిదండ్రులను విద్యార్థులను నిలువుదోపిడీ
- పాఠశాల భవన అనుమతులు రాకముందే పాఠశాల నిర్వహణకు ఏర్పాట్లు
- ఒకే పాఠశాల మూడు రకాల పేర్లతో నిర్వహణ










**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** నూతన విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. పలు రకాల పేర్లతో పాఠశాలల పోస్టర్లు, పాంప్లేట్లను ప్రచురించి అబద్ధపు ప్రచారంతో వారిని ఆకట్టుకుంటూ అడ్మిషన్ల పొందుతున్నారు. అడ్మీషన్ల ప్రారంభం అంటూ రూ.వేలను పేరెంట్స్ నుంచి కాజేస్తున్నారు.అనుమతి ఒక పేరుతో.. నిర్వహణ మరో పేరుతో..మండల విద్యాశాఖ అధికారులతో ప్రైవేటు పాఠశాలలు యాజమాన్యాలు తమకున్న పలుకుబడితో పాఠశాలలకు ఒక పేరు మీద అనుమతి పొంది వారికి నచ్చిన పేర్లతో ఇంగ్లీష్ మీడియం సిబిఎస్ఈ , ఐఐటి , నీట్ అంటూ గుట్టు చప్పుడు కాకుండా నడిపిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. నిబంధనలకు తూట్లు..ప్రైవేటు పాఠశాలకు అనుమతి కావాలంటే విద్యార్థులకు పక్కా భవన సముదాయం, క్రీడా ప్రాంగణం, రోడ్డు రవాణా అధికారుల వాహనాలకు ఫిజికల్ ఫిట్ నెస్ లేకుండా వాహనాలతో విద్యార్థులను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా మౌలిక వసతులు, ఫైర్ సేఫ్టీ అనుమతి పొంది ఉండాలి. కానీ నిబంధనలు, ప్రమాణాలకు విరుద్ధంగా అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడి ప్రైవేటు పాఠశాలలు, వాహనాలకు యథేచ్ఛగా అనుమతులు ఇచ్చినట్లు బాహాటంగానే విమర్శలు వ్యక్తం అవుతున్నాయని ఆరోపించారు. ఏబీవీపీ యాజమాన్యానికి వ్యతిరేకం కాదని విద్యార్థుల క్షేమం దృష్ట్యా నిబంధనలు పాటించని ప్రతీ పాఠశాల కళాశాలలపై తాము పోరాటం చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ తెలిపారు. ఇకనైనా ప్రయివేటు యాజమాన్యాలు తమ సంస్థలో ఉన్న అన్నిరకాల లోటుపాట్లను సరిచేసుకోవాలని సూచించారు. ఫీజుల కోసం నానారకాల హైరానా చేస్తే సహించేదిలేదని నగర సంయుక్త కార్యదర్శి సందీప్ హెచ్చరించారు. అనంతరం ఏబీవీపీ విద్యార్థి నాయకులు ఒకే పాఠశాలకు సర్టిఫికెట్ లో బ్రిలియంట్, నిర్వహణలో రవితేజ,బోర్డులో కేరళ కిడ్స్ జోన్ గల మూడు రకాల పేర్లతో కొనసాగుతున్న పాఠశాల కు ఏర్పాటుచేసిన కేరళ కిడ్స్ జోన్ బోర్డును దగ్గరుండి తొలగింపచేశారు. కార్యక్రమంలో ఎబివిపి విద్యార్థి నాయకులు నగర సంయుక్త కార్యదర్శి సందీప్, నగర ఉపాధ్యక్షులు వినయ్, నవీన్,నాని,నరహరి, విశాల్, నిహాల్ పాల్గొన్నారు.

## భూ భారతి పోర్టల్ దేశానికి రోల్డ్ మోడల్‌గా నిలుస్తుంది

- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ కార్పొరేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియామకం
- మొదటి విడతలో 6,000 మంది లైసెన్స్ ఉన్న సర్వేయర్లను నియామకం
- జూన్ రెండవ తేదీ నుంచి తెలంగాణ వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులోకి వస్తుంది: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఖాజీపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జిల్లా రెవిన్యూ శాఖ సిబ్బంది







**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** భూభారతి చట్టం పై అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దేశంలో భూభారతి చట్టం రోల్డ్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ప్రతి రైతుకు భరోసా, భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు నిద్ర పోకుండా మేధావులతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.భూభారతి చట్టం పై అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టానికి, భుభారతి చట్టానికి ఎంతో తేడా ఉందని, భూభారతి చట్టం రైతు భూ సమస్యకు పరిష్కారం చూపుతుందన్నారు.తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని ప్రతి పక్ష శాసన సభ్యులే అసెంబ్లీలో తనను అడిగారని, కానీ ప్రతి పక్ష నేత శాసన సభలో భూభారతి చట్టానికి ఆమోదం తెలపకుండా అడ్డుపడ్డారని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూభారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. రైతుకు,భూమికి మధ్య ఉన్న బంధాన్ని ఈ చట్టం ధృడం చేస్తుందన్నారు.గత ప్రభుత్వం ధరణితో వేలాది ఎకరాలను కొల్లకొడితే, భూ భారతి ద్వారా అర్హులైన పేదలకు భూములు పంచాలనే ఆలోచన తమ ప్రజా ప్రభుత్వానిది అన్నారు. అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ వీఆర్వో వ్యవస్థను కుప్ప కూల్చిందని, కానీ ఈ ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవిన్యూ అధికారిని నియమించి, అర్హులైన వారిని మళ్లీ తీసుకువచ్చి గ్రామాల్లో ఇలాంటి భూ సమస్య ఉన్నా అక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్యను పరిష్కరించడమే భూభారతి ముఖ్య ఉద్దేశమన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు.మొదటి విడత 6 వేల మంది లైసెన్స్ డ్ సర్వేయర్లను ఏర్పాటుచేసి వారికి శిక్షణ ఇచ్చి మ్యాప్ పై సర్వేయర్ సంతకంతో కంప్యూటర్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో, మనస్సాక్షిగా పేదవారికి మేలు చేయాలని అద్భుతమైన ఈ చట్టాన్ని చేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే కలెక్టర్లను పిలిచి భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారన్నారు.మొదటగా 4 మండలాలను పైలెట్ గా తీసుకున్నామని, మే 1 నుంచి రాష్ట్రంలోని అన్ని మండలాలకు జిల్లా కలెక్టర్లు వెళ్లి ఈ చట్టం గురించి ప్రజలు, రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. అయితే జూన్ 2 లోపు ఎంపిక చేసిన మొదటి నాలుగు పైలెట్ గ్రామాల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారులే రైతుల వద్దకు వస్తారన్నారు. భవిషత్తు లో ఇబ్బందులు రాకుండా ప్రతి రైతుకు పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. తాము అమలు చేస్తున్న కొత్త భూభారతి చట్టాన్ని ప్రతిపక్షం లో ఉన్న వాళ్లు కూడా వినియోగించుకోవచ్చని మంత్రి సూచించారు. తమ భూ సమస్యల గురించి తనతో చెప్పిన ప్రతి పక్ష ఎమ్మెల్యేలు, చెప్పని వారు కూడా కొత్త చట్టం వినియోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవచ్చని సలహా ఇచ్చారు. ధరణితో ప్రజలకు ఎంతో ఘోష పెట్టారో భూ భారతి అమలు లోకి వచ్చిన తర్వాత తెలుస్తుందన్నారు. ప్రభుత్వం ఏదైనా మంచి పని చేస్తే మంచి చేసిందని చెప్పకపోయినా పర్వాలేదు కానీ.. మంచిని చెడుగా చెప్పి ప్రచారం చేస్తే మాత్రం ప్రతిపక్షానికి వచ్చే ఎన్నికలలో రెండు అంకెల సీట్లు కూడా రావని, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల మాదిరిగా శాసన సభ ఎన్నికలలో రిపీట్ అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం ఉర్ చుడుతూ ధరణి స్థానంలో సరళమైన భూ భారతి పోర్టల్ ను ఈ నెల 14 న ప్రారంభించిందని, అందులో భాగంగా నారాయణ పేట జిల్లాలోని మద్దూరు మండలాన్ని పైలెట్ మండలము గా ఎంపిక చేసిందని తెలిపారు. భూ పరిపాలనలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పోర్టల్ ను జిల్లా అధికార యంత్రాంగం, ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తామని చెప్పారు.సమస్యల తక్షణ పరిష్కారంలో భాగంగా తీసుకొచ్చిన ఈ సంస్కరణలు అమలు చేసేందుకు నారాయణపేట జిల్లాకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీ,రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా ప్రజల తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే లు డాక్టర్ వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి,బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి,భూభారతి ప్రత్యేక అధికారి యాదగిరి, ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవిన్యూ శాఖ,జ్యోతి బుద్ధ ప్రకాష్ ఐ ఏ ఎస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ రెవిన్యూ శాఖ,సీసీ ఎల్ ఏ సెక్రెటరీ మంద మకరంద్ ఐఏఎస్,జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, న్యాయవాది భూమి సునీల్, ఆర్డీఓ రామచందర్ నాయక్,డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి,మద్దూరు సింగిల్ విండో చైర్మన్ నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ జంతువుల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పంపిణీ






**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూల్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ జంతువుల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని గురువారం ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవరాజ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెల్దండ మండలంలోని సి. రవీందర్ రెడ్డి,గంటల లక్ష్మయ్య,నరసమ్మ, సైదమ్మ,ఊరుకొండ మండలానికి చెందిన బి. ఆంజనేయులు, బి.లక్ష్మయ్య, శ్రీనివాస్ గౌడ్,పి. పద్మ,వంగూరు మండలానికి చెందిన బయ్య శ్రీనివాసులు,బిజినపల్లి మండలానికి చెందిన కుప్పిరెడ్డి ఉపేందర్ రెడ్డి సహా మొత్తం పదిమంది రైతులకు, అటవీ జంతువుల కారణంగా తమ పంటలకు,పెంపుడు జంతువులకు జరిగిన నష్టానికి గాను రూ. 3,12,000 నష్టపరిహారం అందచేశారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవరాజ్ మాట్లాడుతూ, అటవీ జంతువులు గ్రామాలలోకి లేదా పొలాలలోకి ప్రవేశించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని,జంతువులకు ఎలాంటి హాని తలపెట్టకూడదని అటవీ జంతువుల వల్ల నష్టం జరిగితే సంబంధిత అటవీ శాఖ కార్యాలయాన్ని సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి చంటి,ఇతర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## "భూభారతి"రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తుంది: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన'భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.గురువారం గద్వాల్ మార్కెట్ యార్డ్ లోని భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ పాల్గొని,భూభారతి చట్టంపై,అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు.ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు.భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు.గతంలో ధరణిలో మన జిల్లా టాప్ 10 స్థానంలో ఉందాని తెలిపారు.ఆధార్ తరహాలో భవిష్యత్లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు,హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని పేర్కొన్నారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు,వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం,హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు.ఇంటి స్థలాలు,ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు,భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే,మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని, భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు.మే 1వ,తేదీ నుంచి గ్రామ పాలన అధికారుల నియామకంతో భూ సమస్యలు సులభతరం అవుతుందని తెలిపారు.గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని,భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని,దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీవో శ్రీనివాస రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,పి.ఎ.సి.ఎస్ చైర్మన్ సుభాన్ గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్,జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ పోస్టర్ ఆవిష్కరణ

– బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రజనీకుమార్



**హసన్ పర్తి, ఏప్రిల్-17(ప్రజాజ్యోతి) :** బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించే రజతోత్సవ సభ "చలో వరంగల్" పోస్టర్ ను హసన్ పర్తి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రజతోత్సవ సభకు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కేసీఆర్ గారి నాయకత్వమే మనకు శ్రీరామ రక్ష అని నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల %ఔష్త్రఐ% పార్టీ అధ్యక్షులు బండి రజినీకుమార్, జిడబ్ల్యూఎంసి బిఆర్ఎస్ 66వ డివిజన్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్,1వ డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్,జిల్లా నాయకులు పోలపల్లి రామ్ మూర్తి,హసన్ పర్తి మండల మాజీ ఎంపిపి కొండపాక రఘు,సత్యపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు గిన్నారపు రవీందర్, 66వ డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్,చాతల్ల వేణుగోపాల్, నాయకులు జట్టి రాజేందర్,గొర్రె రమేష్, నేనునూరి నాగరాజు, ఆరే పల్లి శ్రావణ్,పుల్ల నరేష్,వేల్పుల సాయి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో పాక్స్ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు

ప్రారంభించిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి, ఏప్రిల్-17(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం పెగడపల్లి గ్రామంలో పాక్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహ రెడ్డి, పెగడపల్లి పాక్స్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి, హసన్ పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి,మాజీ మండల వైస్ ఎంపీపీ బండ రత్నాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ అనిల్, నన్నబోయిన రవి, రమేష్, శివ, మదన్ గౌడ్, భగత్, కిరణ్, సురేందర్ తో పాటు రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గ్రంథాలయంకు పుస్తకాలు అప్పగించిన సుమతి రెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులు






**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి :** ముల్కనూర్ లో నిర్వహిస్తున్న ప్రజా గ్రంథాలయమునకు సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విద్యార్థుల సౌకర్యార్థం ఇంజనీరింగ్ పుస్తకాలను గురువారం సుమతి రెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ యుబిఏ విద్యార్థినులు ఇంజినీరింగ్ పోటీ పరీక్షలకి సంబంధించిన 100 పుస్తకాలను ముల్కనూర్ ప్రజాగ్రంథాలయంకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మయ్య, ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ అడ్వైసర్ మూల రాము, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన దళిత సంఘ నాయకులు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి :** హనుమకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించవద్దని వినతిపత్రం అందజేసిన దళిత సంఘం నేతలు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దళిత సంఘ నాయకులు హనుమకొండ కలెక్టర్ కి ముల్కనూర్ అంబేద్కర్ కూడలిని జంక్షన్ చేయాలనివినతి పత్రం అందజేశారు. ఎల్కతుర్తి లోని అంబేద్కర్ కూడలి మాదిరిగా ముల్కనూర్ అంబేద్కర్ జంక్షన్ చేయాలని నాయకులు ప్రజా సంఘ నాయకులు ముల్కనూరు అంబేద్కర్ కూడలిని జంక్షన్ చేయాలని తెలంగాణ అమరుల స్తూపాన్ని ఆదే స్థానంలో ఉంచాలని హన్మకొండ జిల్లా కలెక్టర్, ఆర్డీవో ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది జరిగినది .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ,అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ ,అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం ,జేఏసీ చైర్మన్ ధ్యగల సారయ్య ,కవ్వ లక్ష్మారెడ్డి ,జెఏసి హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ వెంకటస్వామి ,ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి హుస్నాబాద్ మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం,అంబేద్కర్ సంఘ నాయకులు మాడుగుల ఈశ్వరయ్య, బీసీ సంఘ నాయకులు వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భూ భారతి చట్టంపై అవగాహనా సదస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్







**హసన్ పర్తి, ఏప్రిల్-17(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల పరిధి లోని ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్స్ నందు హసన్ పర్తి మండల రైతులకు భూభారతి చట్టం పై రైతుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రావీణ్య తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతిని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాష్ట్రానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు.ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి ఆర్డీవో రమేష్ రాథోడ్, ఎమ్మార్వో ప్రసాద్, ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి ఏవో అనురాధ, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్ పర్తి, పెగడపల్లి, వంగపహాడ్ సొసైటీల చైర్మన్లు జిల్లా ఉదయ రెడ్డి, చల్లా గోపాల్ రెడ్డి, మెరుగు రాజేష్ గౌడ్, ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్లు రాజీవ్ గాంధీ, రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్రెడ్డి మహిళా అధ్యక్షురాలు జోరిక పూల, మండల గ్రామస్థాయి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి-బీజేపీ



**శాయంపేట ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :** మంగళవారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం కురిసిన అకాల వర్షాలు, గాలివానల కారణంగా పంట నష్టం జరగడంతో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో నష్టం వాటిల్లిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడగండ్ల వానతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారాని వరి, మొక్కజొన్న, అరటి, వంటి పంటలు నేలకూలి, నాశనమయ్యాయి. ఈ కారణంగా గ్రామాల్లో రైతులు అప్పుల బారిన పడే ప్రమాదంలో ఉన్నదని రైతుల పరిస్థితి చూస్తే హృదయాన్ని కలచివేస్తోంది అన్నారు. కొన్ని కుటుంబాల్లో పంటపై పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశం లేకుండా పోయింది అన్నారు. చాలామంది రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటలు కోత కోయక ముందే నాశనం కావడంతో కన్నీటి పర్యంతరం అయ్యారని అన్నారు. అనంతరం రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రాయరాకుల మొగిలి మాట్లాడుతూ గాలివాన బీభత్సంతో నోటికాడికి అందిన అన్నం మెతుకులు నేలరాలిన విధంగా పంట నాశనం అయ్యిందని పెట్టుబడి సాగుకు వడ్డీకి అప్పులు చేసి పంటను ఆరుగాలం కష్టించి చేతికందే సమయానికి ఇలా ప్రకృతి వైపరీత్యము వలన పంట మొత్తం నేలమట్టం కావడం చాలా దురదృష్టకరమని దీనిపై వెంటనే స్పందించి అధికారులు ప్రభుత్వం రైతులకు తగు న్యాయం చేయాలని ఈ దారుణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని భారతీయ జనతా పార్టీ తరపున కొన్ని డిమాండ్లు చేశారు. వెంటనే నష్టం అంచనా వేయడానికి అధికారులను పంపించాలి అన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని ప్రకటించాలి. నష్టపరిహారం మంజూరులో పారదర్శకత ఉండాలి,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజనను ఈ ఆసంగి పంటకాలానికి కూడా అమలు చెయ్యాలి రైతులసమస్యలను పట్టించుకోకపోతే, బీజేపీ రైతుల తరపున పోరాటానికి సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, బిజెపినాయకులు, మేకల సుమన్ కోమటి రాజశేఖర్, రైతులు, కోలా మల్లయ్య, కోలా కిషన్, అనుమాండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజులపాటు ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం





డిఎం & హెచ్ఓ అప్పయ్య

**హసన్ పర్తి, ఏప్రిల్-17(ప్రజాజ్యోతి) :** ఈనెల 21 నుండి 28 వరకు వారం రోజులపాటు ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం హనుమకొండ డిఎం & హెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య తెలియజేశారు. దీనికి సంబంధించి ఈరోజు హసన్ పర్తి లో జిల్లాలోని వైద్యాధికారులకు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ మరియు %ఇఎం% సర్వేలెన్స్ వైద్యాధికారి డాక్టర్ అతుల్. ఈ శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరిగింది.అరత కలిగిన ప్రతి శిశువుకు,గర్భిణీ స్త్రీ కి షెడ్యూల్ ప్రకారం అన్ని రకములైనటువంటి టీకాలు ఇవ్వడం ఈ ప్రత్యేక ఇమయునైజేషన్ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రతి బుధవారం మరియు శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు అలాగే మైగ్రేషన్ వంటి కారణాలవల్ల కొందరికి టీకాలు మిస్ అవుతున్నాయని అలాంటి వారందరినీ గుర్తించి తగిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని కోరారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ మరియు డాక్టర్ అతుల్ వ్యాధి నిరోధక టీకాల షెడ్యూల్, వ్యాక్సిన్ భద్రపరిచే విధానం, యాక్షన్ ప్లాన్ తదితర అంశములపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 21 నుండి 28, మే నెలలో 21 నుండి 28 వరకు జూన్ నెలలో 23 నుండి 30వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలియజేశారు. టీకాలు ఇచ్చిన వారందరి వివరాలను యువిన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణలో వైద్యాధికారులు, సూపర్వైజర్లు, విసి సీఎం శిరీష ,%ఉఈ% కంప్యూటర్ సునీల్ జయంతి పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను తరలిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మండలంలో అడుగుపెట్టనివ్వం

శ్రీరామోజు శ్రీనివాస్ బీజేపీ మండల అధ్యక్షులు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :** ముల్కనూర్ అంబేద్కర్ను తరలిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ను మండలంలో అడుగు పెట్టనివ్వమని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ అన్నారు.ముల్కనూర్ లో అంబేద్కర్ జంక్షన్ ఎల్కతుర్తి లాగ నిర్మించండి. లేకపోతే మంత్రి పొన్నం ప్రభాకర్ ను అడ్డుకుంటాం అన్నారు. పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ బీజేపీ సిద్దిపేట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రాంతెతరులు పాలిస్తే అభివృద్ధి అడుగంటుతుంది ప్రజలకు అర్థమయిపోయింది. ముల్కనూర్ అంబేద్కర్ జంక్షన్ చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో అనేకసార్లు హామీ ఇవ్వడం జరిగింది. నిన్న జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో కలెక్టర్ కూడా పాల్గొనడం జరిగింది. ఎన్ హెచ్ సంబంధించిన సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ స్టాచ్యును పక్కనపెట్టించండి అని చెప్పి హనుమకొండకు తిరుగు ప్రయాణం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ జంక్షన్ చేయాలని హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం చేసినారు . ఒకే నియోజకవర్గంలో ఉన్న ఎల్కతుర్తి మండలం లో వరంగల్ కూడా నుండి కోటి రూపాయలతో సుందరంగా చేస్తున్నారు. ముల్కనూర్ అంబేద్కర్ ను కోటి రూపాయలు ఎందుకు కేటాయించక పోతున్నారు అని భీమదేవరపల్లి మండలం ఏం పాపం చేసిందని భీమదేవరపల్లి మండల ప్రజలు. దళిత సంఘాలు వివిధ సంఘ నాయకులు రాజకీయ పార్టీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్. సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, బైరీ సదానందం. బొజ్జపురి పృథ్వీరాజ్. అలుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి, ఏప్రిల్-17(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామం లో మణికంఠ గ్రామేక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పల్లె దయాకర్, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బండ రత్నకర్, గ్రామ జయగిరి పార్టీ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడద్దు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**శాయంపేట ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి:** వడగండ్ల వానతో పంట నష్టం వాటిల్లిన రైతులు ఎవరు కూడా అధైర్య పడద్దని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు మండల కేంద్రంలో పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి, గురువారం ఎమ్మెల్యే మండల కేంద్రంలో పర్యటించి కోల మల్లయ్య, గాజె చిరంజీవి లకు చెందిన అరటి తోటలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బుధవారం రోజున ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రాలను అందించామన్నారు.ఈ విషయమును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు సహాయం అందేలా చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చంద్ర ప్రకాష్,రఘుపతి రెడ్డి, చల్ల చక్రపాణి, శ్రీనివాసరెడ్డి, రెడ్డి, కృష్ణమూర్తి, రవీందర్, భాస్కర్, చిందం రవి, కట్టయ్య, రవిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సోనియా, రాహుల్ గాంధీపై ఉన్న కేసులు వెంటనే ఎత్తివేయాలి - జిఎస్ఆర్



**శాయంపేట ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ,లోకసభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో బిజెపి రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ తప్పుడు కేసు నమోదు చేశారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్ గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని నిరసిస్తూ మోదీకి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు.బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదని, కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారన్నారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి సమస్యలపై హసన్ పర్తి రహదారిపై సిపిఎం రాస్తారోకో

– గుమ్మడి రాజుల రాములు ఆధ్వర్యంలో నిరసన



**ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :** హసన్ పర్తి మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 66వ డివిజన్‌లో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై రాస్తారోకో చేపట్టారు. హసన్ పర్తి మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు నాయకత్వంలో నిర్వహించిన ఈ రాస్తారోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ, 66వ డివిజన్‌లో నీటి సమస్య తీవ్రంగా ఉంది. స్థానికులు కార్పొరేటర్‌ను కలిసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి సరఫరా కొరకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ఆ ప్రాంతంలో వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉందని, డ్రైనేజీ వ్యవస్థ చెడిపోవడం వల్ల దోమల భాద పెరిగిందని తెలిపారు. కార్పొరేటర్ వెంటనే స్పందించి దోమల మందు పిచికారీ చేయించి, మురికి వాటికలను శుభ్రం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, మంద సుచందర్, వేలు సుమన్, వేలు రజిత, నాంపల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు. సిపిఎం పార్టీ నేతలు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలిరండి

తుంగతుర్తి, ఏప్రిల్ 17,(ప్రజా జ్యోతి):

రాష్ట్రం లో 16 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఈ నెల 27న వరంగల్ లో జరిగే రజతోత్సవ బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి రావాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో కార్యకర్తలనుద్దేశించి



మాట్లాడుతూ... 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న పార్టీ సంబరాలను ప్రజలందరు జరుపుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగదానాలను మరచిపోయి దగా పాలన చేస్తుందని, రానున్న కాలంలో ప్రజలు ప్రభుత్వం పై ఏ విధంగా తిరుగుబాటు కు సిద్ధం కావాలో కెసిఆర్ ఆ సభలో ప్రజలకు దిశానిర్దేశం చేస్తారాని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశబోయిన హరీష్ యాదవ్,మండల నాయకులు తునికి సాయిలు, మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు తునికి లక్ష్మి, రచ్చ నవీన్,తూము బిక్షం,జక్కి సతీష్,పరశు రాములు, సోమయ్య,రాములు, చిర్ర వెంకన్న,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం వద్దు

### పక్కాగా లబ్ధిదారుల ఎంపిక –ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి,ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి):

తుంగతుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అధికారులను ఆదేశించారు. ఆదర్శ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనుల పురోగతితో పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల



ఎంపికపై గురువారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీడీవోలతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, పూర్తి పారదర్శకంగా ఉండాలని చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరగా నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామస్థాయిలో అధికారులు ఇందిర మ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో సమన్వయంతో పనిచేయాలన్నారు.ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో గ్రామ కార్యదర్శుల సమన్వయంతో స్థలాలను గుర్తించి బేస్ మెంట్ నిర్మాణం నిర్ధారించాలని ఆదేశించారు. ప్రతీ వారం నిర్మాణ పురోగతిపై నివేదికను సమర్పించాలన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణపై సమీక్ష నిర్వహించారు.సమావేశంలో ఆర్డీవో మాధవ్, వివిధ మండలాలు ఎంపీడీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భీమ్ యాత్రకు లక్షల రూ,ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు ఎల్యాస్ మొహమ్మద్ కు ఘన సన్మానం

భువనగిరి,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి)

బాబా అంబేద్కర్ సాహెబ్ భీమ్,యాత్ర విజయవంతం కావడానికి లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి సహకరించిన ఇలియాస్ మహమ్మద్,కి ధన్య వాదాలు తెలిపిన ఉత్సవ కమిటీ సభ్యులు,ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ డా"బి. ఆర్ అంబేద్కర్,134 వ జయంతి సందర్భంగా భువనగిరి లో జరిగిన,భీమ్



యాత్ర,విజయవంతం గా జరగడానికి ప్రతి సవంత్సర%శీ% లాగానే,ఈ సారి కూడా తనవంతు ఆర్థిక సహాయం చేస్తూ యాత్రలో,పాల్గొన్న ఇల్యాస్ మొహమ్మద్ ని భీమ్ యాత్ర నిర్వాహకులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగిందని అన్నారు.అలాగే కుల మతాలకు అతీతంగా ప్రతి సారి ఎంతో నిరుపేదలకు ఆర్థికంగా,మరియు వివిధ రకాలుగా సహకరిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎల్యాస్ మొహమ్మద్ కలకాలం చల్లగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఈరపాక నర్సింహా,శివలింగం, ఇటుకల దేవేందర్,కోటి,అందె సాయి భాస్కర్,నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది కిషోర్ పై దాడికి నిరసనగా యాదగిరిగుట్ట కోర్టు విధులు బహిష్కరణ

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)

సూర్యాపేట కోర్టు లో ప్రాక్టీస్ చేస్తున్న ఎం. కిషోర్ పై దాడికి నిరసనగా విధులు బహిష్కరించినట్లు యాదాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూదగాని శ్రీహరి తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు న్యాయవాదుల పై దాడులు, హత్యాప్రయత్నలు జరగకుండా న్యాయవాదుల రక్షణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని డిమాండ్ చేశారు, న్యాయవాది కిషోర్ పై దాడి చేసిన హంతకులను



వెంటనే శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమ రాజు ,న్యాయవాదులు పెంట రమేష్, కార్యదర్శి ఐరేణి కృష్ణ , కోశాధికారి దండబోయిన , గణేష్ యాదవ్, స్పోర్ట్స్ , కల్చరల్ బి.రేణుక, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శారసి సంతోష , శారసి ఆరుణ ,బొందుగుల నవిత తదితరులు,పాల్గొన్నారు.

# భూ భారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహనా కార్యక్రమం

చింతపల్లి ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)

భూ భారతి పోర్టల్ పై మండల ప్రజలకు గురువారం రెవిన్యూ కార్యాలయం ఆవరణంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. ప్రజల కోస ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని తెలిపారు.జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ –సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేక పోతే చాలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు.ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని , భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆమె వివరిస్తూ భూభారతీ చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.

అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ భూ వివాదాలు లేని నియోజకవర్గంగా దేవరకొండ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు భూ భారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రైతులకు మేలు జరిగేలా ,భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని, ధరణి వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రవేశపెట్టిన తర్వాత చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ అమల్లోకి వస్తుందన్నారు .అంతేకాక ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా పదివేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించనున్నామని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన, సన్న బియ్యం పంపిణీ ,వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని,, వీటన్నిటిని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు .గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని ,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, మాజీ శాసనసభ్యులు యాదగిరి రావు, పాల్గొన్నారు.





## పడకేసిన ప్రత్యేక పాలన.. నిధుల కొరతతో పంచాయతీల విలవిల

తుంగతుర్తి, ఏప్రిల్ 17,(ప్రజా జ్యోతి):

ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పేరుకుపోతున్నాయి ఒక్కో అధికారికి మూడు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది..ధ్వంసమైన మంచినీటి పైపులైన్లు, వీధిలైట్ల మరమ్మత్తులు నూతన అభివృద్ధి పనులను చేపట్టకపోవడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. సర్పంచుల పదవీకాలం



ముగియడంతో పంచాయతీల పాలనవ్యవహారాలను చూసేందుకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది.ఒక్కో అధికారికి మూడు గ్రామాలు అప్పగించింది. ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలకు తోడు పంచాయతీల అదనపు బాధ్యతలతో గ్రామాలకు రావడం లేదు. దీంతో పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడింది ఫలితంగా స్థానికంగా పంచాయతీ సెక్రటరీల పైనే మొత్తం భారం పడుతున్నది. అభివృద్ధి పనులు పడకేశాయి. మరమ్మతులు అటకెక్కాయి.తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో గ్రామాల్లో మురుగు కాలువలు తీయకపోవడం,మంచినీటి పైపులైన్లు, రోడ్లు వీధిలైట్ల మరమ్మత్తులను చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను పడుతున్నారు. ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమకావడం లేదు. దీంతో పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతోంది.

### నిధుల కటకట..

గ్రామ పంచాయతీలు నిధుల కటకటను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. పైపులైన్ల లీకేజీల మరమ్మత్తు,బోర్ల మరమ్మతు పనులు, గ్రామాల్లో విద్యుత్ దీపాలు, ఏర్పాటు పనులకు నిధులు లేకపోవడంతో పంచాయతీ సెక్రటరీలు బరువు బాధ్యతను మోస్తూ తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.



### అప్పుల పాలవుతున్న పంచాయతీ సెక్రటరీలు

కొన్ని నెలలుగా పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండగా ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో పల్లెలలో సమస్యలు పేరుకు పోతుడడంతో చేసేదేమీ లేక అప్పులు చేసి పైపులైన్ల లీకేజీలు బోర్ల మరమ్మతు చేయిస్తున్నారు.

### పల్లెల్లో పేరుకుపోతున్న సమస్యలు

అభివృద్ధి పనులను చేపట్టకపోవడంతో గ్రామాల్లో సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి గ్రామపంచాయతీలకు నిధులను కేటాయించి అభివృద్ధి పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

### న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి న్యాయవాదిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):

సూర్యాపేటలో న్యాయవాది కిషోర్ పై జరిగిన దాడిని కోదాడ బార్



అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని న్యాయవాదిపై దాడి చేసిన సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుబండి కృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, పాలేటి నాగేశ్వరరావు, అక్కిరాజు యశ్వంత్, షేక్ కరిముల్లా, హుస్సేన్, ధనలక్ష్మి, మురళి, నయీమ్, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఐ జే యు ప్రింట్ మీడియా భువనగిరి పట్టణ సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఎండీ జాకిర్ హుస్సేన్

భువనగిరి,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా, అధ్యక్షులు యంబ నర్సింహా భువనగిరి పట్టణానికి చెందిన ఎండీ జాకీర్ హుస్సేన్ ను పట్టణ సహాయ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికకు సహకరించిన,జిల్లా అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులకు,ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జాకీర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్య ల కోసం తన వంతుసహాయ అందిస్తు పోరాటం చేస్తానని అన్నారు. అదే విధంగా జర్నలిస్ట్ ల సంక్షేమనికి తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు.

# భూభారతితో సమస్యలు పరిష్కారం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

గరిడేపల్లి,ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):

భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని గరిడేపల్లి మండల కేంద్రంలోని రామకోటయ్య పంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని,రాష్ట్ర, జిల్లా స్థాయిలో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని, ఇప్పుడు మండల స్థాయిలో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్య కలెక్టర్ లేదా కోర్టు ద్వారా పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి జిల్లా కేంద్రానికి వచ్చి సమస్యపై దరఖాస్తు ఇవ్వాలంటే



ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికార వికేంద్రికరణ జరుగుతుందని, సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్డిఓ,కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పిఒ) నియమించబోతున్నారని తెలిపారు.భూ భారతి చట్టం ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని,ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూభారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతారని, జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు.భూమిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని చాలా మందికి బ్రతకడానికి భూమినే ఆధారం ఆ భూమి తమదని నిరూపించుకునేందుకు పట్టాదారు పాస్ బుక్ ఉండాలని భూభారతి చట్టం ద్వారా 13 (బి) లకు పాస్ బుక్ నందు అలాగే 2020 అక్టోబర్ లో ధరఖాస్తు చేసుకున్న సాధాబైనమా ధరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తమని ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు. గరిడేపల్లి మండలంలో సాగర్ ఎడమ కాల్వల ద్వారా అత్యధికంగా వరి పడించి నాణ్యమైన బియ్యం తయారు అవుతుందని,చాలా మంది చదువుకొని ఉన్నత స్థితిలో ఉన్నారని,మొదటి సదస్సు గరిడేపల్లి మండలంలో ప్రారంభించటం చాలా సంతోషగా ఉందని,రైతులు కూడా చాలా ఎక్కువ మంది రావటంతో సదస్సు విజయవంతం అయిందని తెలిపారు.భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం /పౌతి అమలు చేసేటప్పుడు గ్రామంలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు అని ఈ అవకాశం ధరణిలో లేదని తెలిపారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ప్రతి గ్రామంలో ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. భూములకు ఆధార్ వలె భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూభారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు.

రాబోయే రోజులలో భూసమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.సెక్షన్ ల వారీగా భూ భారతి చట్టంపై పిపిటి ద్వారా ప్రజలకి కలెక్టర్ వివరించారు. సదస్సుకు వచ్చిన రైతులు నూతన చట్టం పట్ల చప్పట్లతో తమ హర్షం వ్యక్తం చేశారు.తమ భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయనె నమ్మకం కలుగుతుందన్నారు. ధరణిలో చాలా సమస్యలు ఉన్నాయని ప్రజలు కలెక్టర్ కార్యాలయ చుట్టూ తిరిగారని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూ భారతి చట్టం ఏప్రియల్ 14 నాడు ప్రారంభం జరిగిందని సాధాబైనామా ధరఖాస్తులు ధరణిలో పరిస్కారం కాలేదని భూ భారతిలో సాధాబైనామ అమలు,విస్తీర్ణం లో మార్పులు చేర్పులు,సర్వే నెంబర్ మార్పులు లాంటివి అమలు చేయవచ్చు అని తెలిపారు. రెవిన్యూ ప్రక్షాళన లో భాగంగా జిల్లాలో 279 మంది గ్రామ పరిపాలన అధికారులు రాబోతున్నారని వారితో పలు సమస్యలు గ్రామ స్థాయిలో పరిస్కారం అవుతాయని తెలిపారు. ఈ చట్టంలో రైతుల భూమి రికార్డులలో భద్రంగా ఉంటుందని, రైతులకి భూమినే ప్రధానమైనదని ధరణి పై 15 నెలలు కష్టపడి కమిటీ పటిష్టమైన చట్టం రూపొందించారని రైతులకి భూ భారతి అప్త మిత్రుడిగా ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రజలకి గ్రామ స్థాయి లో అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహించటం జరుగుతుందని భూ పరిపాలన లో సమస్యలు పరిష్కరించేందుకు సమగ్రమైన చట్టం రూపొందించటం చాలా అద్భుతం అని తెలిపారు. ప్రజలు భూమి హద్దులు వద్ద ఘర్షణ పడి కొట్లాటకి పోయి ప్రాణాలు కోల్పోయి అనవసరంగా రౌడీ షీట్, పి డి యాక్ట్ నమోదు అవుతాయని ఎ సమస్య ఉన్న రెవిన్యూ అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాసులు,స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్,తహసీల్దార్లు బండ కవిత,నాగార్జున రెడ్డి,సైదులు, కమలాకర్,మంగా,జ్యోతి,సురేందర్ రెడ్డి,గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు షేక్ చాంద్ మియా, పాకాల పరమేష్,బల్లూరి సందీప్, నాయకులు గుండు రామాంజి,పి ఎసిఎస్ చైర్మన్లు సత్యనారాయణ, సుధాకర్,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ విజయవంతం కావాలని పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర నాయకులు

భువనగిరి,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):

ఈ నెల 27 న వరంగల్ లో జరిగే "బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయ వంతం,కావాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వేములకొండ నుండి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేస్తున్న వారికి,భువనగిరి పట్టణ కేంద్రం లోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం,వద్ద స్వాగతం పలికి రాగిరి వరకు వారితో పాటు పాదయాత్ర చేసిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మరియు,పి ఏ సి ఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి,మాజీ జడ్పిటిసి సందేల సుధాకర్ మాజీ మోత్కూరు మార్కెట్ చైర్మన్ చిప్పలపెల్లి మహేంద్ర అడ్వకట్ సామ రాజేందర్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కుతాడి సురేష్,బి ఆర్ ఎస్ వి వల్లమల్ల కృష్ణ,కడారి స్వామి యాదవ్, బూరుగు నవీన్ గౌడ్ వెంకట గౌడ్,నాగారం ప్రశాంత్,బలెంల అవినాష్,కృష్ణ,ప్రవీణ్, బి ఆర్ ఎస్ నాయకులు దండా బోయిన బాలరాజు,పల్లపాటి రవి కుమార్,గాజుల నవీన్ గౌడ్,శేషు,దోసపాటి హరీష్ మోతే మనోహర్,కట్కూరి నరేష్,బి ఆర్ ఎస్ వి నాయకులు ఉన్నారు.



# బీఆర్ఎస్ పార్టీని జీవన్ రెడ్డి భ్రష్టు పట్టించిండు

● రుద్రూర్‌లో మాట్లాడుతున్న పోచారం వర్గీయులు



రుద్రూర్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి): బాన్సువాడ లో మొన్న జరిగిన బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి పోచారంపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం రుద్రూర్ మండల కేంద్రంలో పోచారం వర్గీయులు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వ్యవహారమేమిటో అందరికీ తెలుసన్నారు. ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకున్న వ్యక్తి జీవన్ రెడ్డి అని అన్నారు. మచ్చలేని నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎక్కడైనా అవినీతి చేసినట్లు నిరూపిస్తే రాజకీయాలకు దూరంగా ఉంటామని సవాల్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జీవన్ రెడ్డి ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నాడని గుర్తు చేశారు. గత 60 సంవత్సరాలుగా మచ్చలేని నాయకుడిగా పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉన్నాడని ఆయనను విమర్శించే స్థాయి జీవన్ రెడ్డికి లేదన్నారు. ఒక్కసారి గెలిచి రెండవసారి ఓడిపోయిన జీవన్ రెడ్డికి ఏం తెలుస్తుందన్నారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫామ్ పై పోటీ చేసిన నాయకులు ఎంతో మంది ఓడిపోయినా బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు పోచారం శ్రీనివాస్ రెడ్డిని అభివృద్ధి చేశాడు గనుకనే ఆయనను భారీ మెజార్టీతో గెలిపించారని, ఆర్మూర్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన జీవన్ రెడ్డిని అక్కడి ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారని నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టించిన నాయకుడు జీవన్ రెడ్డి అని అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి పై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు నారోజీ గంగారం, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తోట సంగయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పత్తి రాము, సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, నేరుకంటి బాలరాజ్, పట్టేపు రాములు, సిద్ధాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

# మాచారెడ్డిలో భూభారతి అవగాహన సదస్సు





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 17 భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను నేటి నుండి జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా గురువారం పాల్వంచ, మాచారెడ్డి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో క్లితాగ భూమ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూదార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. కామారెడ్డి ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, మార్పులు, చేర్పులకు తహసీల్దార్ నుండి ఆర్డీఓ లకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సాదా మైనామాలు, వారసత్వంగా వచ్చిన భూములపై 30 రోజుల్లోగా విచారణ చేయడం జరుగుతుందని, ఒకవేళ అట్టి గడువులోగా విచారణ చేయని పక్షంలో రిజిస్ట్రేషన్ అయినట్లుగా భావించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ చట్టం పై అవగాహన కల్పించుకొని వారికి ఉన్న సమస్యలకు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఆయా తహసీల్దార్లు మాట్లాడుతూ, ప్రతీ దరఖాస్తు దారుడు తమ దరఖాస్తుతో పాటు ఒరిజినల్ పట్టా పాసుపుస్తకం జతచేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులలో మండల ప్రత్యేక అధికారులు శ్రీపతి, సురేష్, తహసీల్దార్లు హిమబిందు, శ్వేత, ఎంపీడీఓ లు శ్రీనివాస్, గోపి బాబు, ఇతర మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు చెక్

– ట్రెంచ్ కటింగ్ ద్వారా రోడ్ల మూసివేత





రాజంపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని గుండారం, నడిమి తండా, ఎల్లపూర్ తండా ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నదనే సమాచారం మేరకు అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. వాగులోకి అక్రమ ఇసుక రవాణా జరిగే దారులను గుర్తించి, ట్రెంచ్ కటింగ్ ద్వారా రోడ్లను మూసివేశారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ సతీష్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ పుష్ప రాజ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాబా ఆధ్వర్యంలో జరిగింది. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇకపై ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సతీష్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకం, రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకుంటాం, అని పుష్ప రాజ్ తెలిపారు. ఫారెస్ట్ అధికారి బాబా మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం అక్రమ తవ్వకాలను నిరోధించడంలో తమ శాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాపై నిఘా పెంచినట్లు అధికారులు వెల్లడించారు. స్థానికంగా ఇసుక మాఫియా కట్టడికి ఈ చర్యలు దోహదపడతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వ్యక్తి అదృశ్యం



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 17. కామారెడ్డి బతుకమ్మకుంట కి చెందిన మహమ్మద్ షబ్బీర్ ( 38 ) సం.లు అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ ఉంటాడు, ఇతనికి మతిస్థిమితం సరిగా ఉండదు, ఇదివరకు గత సంవత్సరం కిందట ఇంట్లో చెప్పకుండా ఛత్తీస్ ఘడ్ పోయి, వారం రోజులకు వచ్చినాడని, తేదీ 13/4/25 నా రాత్రి 7 గం.లకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా మళ్లీ ఎక్కడో వెళ్ళిపోయినట్లుగా అతని భార్య అయిన కమర్ బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందనీ పట్టణ పోలీసులు తెలిపారు. ఇతని ఆచూకీ తెలిసిన ఎవరైనా కూడా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కామారెడ్డి పట్టణ సీఐ 8712686145 ,8712666242 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

# అర్హత కలిగిన నిరుపేద కుటుంబాల వారిని ఇందిరమ్మ ఇండ్ల జాబితాకు ఎంపిక చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్







కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 17. గురువారం పాల్వంచ, మాచారెడ్డి మండల కేంద్రాలలో ఆయా మండలాల పంచాయతీ కార్యదర్శులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నిరుపేద వర్గాల కుటుంబాల వారిని ఎంపిక చేసే విధంగా ఆయా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తెలియజేయాలని అన్నారు. అర్హుల జాబితాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ వారీగా సర్వే నిర్వహించాలని అన్నారు. అనంతరం మాచారెడ్డి లో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, మండల ప్రత్యేక అధికారి సురేష్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కామారెడ్డి చే జారీ చేయబడినది.

# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ మహిళలకి ఉచిత కుట్టు మిషన్ పంపిణీ







బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 17. బాన్సువాడ పట్టణంలో %మీూా% క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం %ూజ% కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగా మహిళలకి అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఉచిత కుట్టు మిషన్ లను లబ్ధిదారులకు అందజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కామారెడ్డి జిల్లా కార్పొరేషన్ శ్రీ దయానంద్ పట్టణ ప్రజా ప్రతినిధులు నాయకులు.

# కల్లు బాధితులకు పరీక్షలు నిర్వహించిన డాక్టర్ గిరీష్!



బీర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 17. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో కల్లు బాధితులకు బీర్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గిరీష్ పరీక్షలు నిర్వహించారు అనంతరం ప్రతిరోజు కళ్ళు తాగేవారు ఒకేసారి కల్లు త్రాగడం మానేయడంతో వారికి కళ్ళు తిరగడం నాలుక మొద్దు బారడం లాంటి ఆనవాలు కనబడడంతో వారికి కొన్ని జాగ్రత్తలు చెప్పి మెడిసిన్ ఇవ్వడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి ప్రీతి ,ఏఎన్ఎం ఝాన్సీ, కావ్య, ఆశ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## బిబిపేట్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం..!



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 17. వాసవి క్లబ్ బిబిపేట నందు ఆర్ వి ఎం హాస్పిటల్ ములుగు వారు బిబిపేట్ వాసవి క్లబ్,వీటి ఠాకూర్ మెమోరియల్ సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. వైద్య శిబిరంలో 365 మంది పరీక్ష చేయించుకొని, 72 మందిని వారి ఆర్వీఎం హాస్పిటల్ కు రేపు వారి ఉచిత బస్సులో ములుగు తీసుకువెళ్లి, రోగులకు కావలసిన పరీక్షలు , అవసరమైనచో ఆపరేషన్లు చేసి పంపగలమని ఆర్వీఎం నిర్వాహకులు లక్ష్మణ్, సంతోష్, మురళి , గణేష్ లు తెలిపారు. మెగా వైద్య శిబిరంలో వాసవి క్లబ్ బిబిపేట అధ్యక్షుడు నాగభూషణం, కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం, పెద్ది నాగేశ్వర్, ఎర్రం ప్రసాద్, బచ్చు రామచంద్రం, చంద్రశేఖర్, వాసవి క్ల బ్ అంతర్జాతీయ కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారి వార్షికోత్సవంలో

# పాల్గొన్న మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు





మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 17. మాచారెడ్డి మండలం ఎల్లంపేట్ గ్రామంలో శ్రీ లక్ష్మి దేవి అమ్మవారి 4వ వార్షికోత్సవంలో మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరికి ఆ తల్లి దీవెనలు లభించాలని కోరుకున్నారు. ఈ లక్ష్మి దేవి అమ్మ వారి సేవలో ,గ్రామస్తులు, నాయుకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఉమ్మడి ఎల్లంపేట గ్రామ పంచాయితీ నుండి నూతనంగా ఏర్పడిన ఒడ్డెర గూడెం తండా గ్రామ పంచాయతీ కార్యాలయంను ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఆయన సొంత నిధులతో గ్రామ ప్రజల కోరిక మేరకు నూతన గ్రామ పంచాయతీ లో ఒక హైమాక్స్ లైటింగ్ ను ఏర్పాటు చేయించి స్విచ్ బట్టన్ ఆన్ చేయడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని లోయపల్లి నర్సింగరావు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ఖాజా అలీ, సింగిల్ విండో చైర్మన్ పులచంద్ నాయక్, మాజీ సింగల్ విండో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి కామారెడ్డి మాజీ కౌన్సిలర్ రామ్మోహన్, మాజీ ఎంపీటీసీ రేన– చంద్రు నాయక్, మాజీ సర్పంచ్‌లు, యూత్ సభ్యులు, మహిళ సంఘాల నాయకురాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తపల్లి సొసైటీ

# సెక్రటరీ పై రైతుల అగ్రహం!





ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 17 కొత్తపల్లి సొసైటీ పరిధిలోని లింగాపూర్ శివారులో రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్న సొసైటీ సెక్రటరీ కమలేశ్ ను రైతులు నిలదీశారు మండలంలోని లింగాపూర్ శివారులో గల రైతుల వద్ద కాటా చేయకుండా, రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని లింగాపూర్ గన్నారం భరింగి ఏడిగి రైతులు కొత్తపల్లి సొసైటీ సెక్రటరి కమలేష్ పై అగ్రహం వ్యక్తం చేశారు. ఆరువాలం కష్టపడి పండించిన పంట రోడ్లపై అరబోసి బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు కాటా చేస్తారో అని రైతులు ఎదురుచూస్తున్నారు .ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా వడ్లు ఆరబోయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు విసిగిపోయిన రైతులు పై అధికారులకు వారి బాధ విన్నవించుకోవడంతో.. కోటగిరి తాహసిల్దార్ గంగాధర్ లింగాపూరుకు వచ్చి రైతులతో మాట్లాడుతూ గన్నిస్ కొరత ఉ ండడంతో ఇబ్బంది జరిగిన మాట వాస్తవమేనని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గన్నిస్, హమాలి ,లారీలు రేపటి నుండి మీకు అందుబాటులో ఉంచుతారని భరోసా ఇవ్వడంతో రైతులు శాంతించారు.

కొత్తపల్లి సొసైటీ

సెక్రటరీ పై రైతుల అగ్రహం!

ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 17 కొత్తపల్లి సొసైటీ పరిధిలోని లింగాపూర్ శివారులో రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్న సొసైటీ సెక్రటరీ కమలేశ్ ను రైతులు నిలదీశారు మండలంలోని లింగాపూర్ శివారులో గల రైతుల వద్ద కాటా చేయకుండా, రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని లింగాపూర్ గన్నారం భరింగి ఏడిగి రైతులు కొత్తపల్లి సొసైటీ సెక్రటరి కమలేష్ పై అగ్రహం వ్యక్తం చేశారు. ఆరువాలం కష్టపడి పండించిన పంట రోడ్లపై అరబోసి బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు కాటా చేస్తారో అని రైతులు ఎదురుచూస్తున్నారు .ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా వడ్లు ఆరబోయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు విసిగిపోయిన రైతులు పై అధికారులకు వారి బాధ విన్నవించుకోవడంతో..కోటగిరి తాహసిల్దార్ గంగాధర్ లింగాపూరుకు వచ్చి రైతులతో మాట్లాడుతూ గన్నిస్ కొరత ఉ ండడంతో ఇబ్బంది జరిగిన మాట వాస్తవమేనని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గన్నిస్, హమాలి ,లారీలు రేపటి నుండి మీకు అందుబాటులో ఉంచుతారని భరోసా ఇవ్వడంతో రైతులు శాంతించారు.

## డిఆర్‌డిఓ మూడు

# మండలాలతో రివ్యూ సమావేశం!



బీర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 17 బీర్కూర్ మండల కేంద్రంలో నసురలాబాద్, మద్నూర్, బీర్కూ ర్ మండలాల ఏపీఎంలు, సి సి ఎస్ లు , వివో ఎ ఎస్ తో డి.ఆర్.డి.ఓ రివ్యూ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ,ఈ సంవత్సరం ప్రారంభం నుండే ప్రతి వి ఓ కు ప్రత్యేక ప్రణాళిక ఉండాలి అని చెప్పారు, ధాన్యం కొనుగోలు, యూనిఫామ్ స్టిచ్చింగ్,మహిళా శక్తి, బ్యాంకు లింకేజీ, ఐ బి, లోకోస్, వి ఓ కు ఆదాయ కార్యక్రమం ఉండాలనీ అన్ని కార్యక్రమాలు పూర్తి చేయాలనీ చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో డీపీఎం లు, సుధాకర్ , రమేష్ బాబు , ఏపిఎమ్ లు , సి సి ఎస్ లు వివో ఏ ఎస్ లు పాల్గొన్నారు.

# బోరు మోటర్ ప్రారంభం



మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 17. మాచారెడ్డి మండల కేంద్రం అక్క పూర్ గ్రామంలో యాదవ కాలనీలో నీటి సమస్య ఉందని ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సలహాదారు షబ్బీర్ అలీ ని కోరగానే బోరు వేయించి మోటారు ఇవ్వడం జరిగింది. దీనికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ బోరుబావిని గురువారం జిల్లా నాయకులు చింతల బుచ్చిరెడ్డి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజలింగం సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి గోపాల్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కురుమచంద్రన్ యూత్ అధ్యక్షులు యుగంధర్ వడ్ల దేవరాజు సత్యం బట్ట దేవయ్య రెడ్డి మద్దికుంట భూమయ్య నర్సింలు,కిషన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# జలపాతం కాదు.. జలధార..!

- భూమికి సమాంతరంగా గంగమ్మ! - గుండాల చుట్టూ బండ నేలలు
- రామేశ్వరాలయాల వద్ద జలవింత - అదే నీటితో శివుడికి భక్తుల పూజలు




**జహీరాబాద్, ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం: ఎటు చూసినా బండ నేల రాళ్లు, దట్టమైన గట్టు ప్రాంతం గట్టుపైన జల ధార నీటి (గుండం) ఎండాకాలంలో సైతం ఎండిపోని నీరు. ఏళ్ల తరబడి ఇదే తంతు జలధార ఎటు నుంచి వస్తుందో అంతుచి క్కని రహస్యం. చుట్టూ బండ నేల ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో మాత్రం నేటికీ నీరు భూమికి సమాంతరంగా ఉంటుంది. సంగారెడ్డి జిల్లా కొల్లూరు రామేశ్వర దేవాలయం వద్ద గల జలగుండం స్థితి ఇది. ఝరాసంగం మండలంలోని కొల్లూర్ గ్రామ శివారులోని ప్రఖ్యాత రామేశ్వర దేవాలయం సమీపంలో ఒక వింతైన జలగుండం ఎల్లప్పుడూ ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తోంది. చుట్టూ బండరాళ్లు, ఎత్తైన గట్టు ప్రాంతంతో నిండి ఉన్నప్పటికీ, ఈ నీటి గుండం మాత్రం ఎండాకాలంలో సైతం ఎండిపోకుండా నీటితో కళకళలాడుతూ ఉండటం విశేషం. ఎటు చూసినా రాతి నేల ఉండగా, ఈ ప్రాంతంలో మాత్రం నేలకు సమాంతరంగా నీటితో నిండి ఉంటుంది. సంవత్సరాలు గడుస్తున్నా ఈ జలధార తన ఉనికిని కాపాడుకుంటూ వస్తోంది. అయితే ఈ నీరు ఎక్కడి నుంచి వస్తుందనే విషయం మాత్రం ఇప్పటికీ అంతుచిక్కని రహస్యంగానే ఉంది. సాధార ణంగా ఎండాకాలంలో చుట్టుపక్కల ప్రాంతాలన్నీ ఎండిపోతుంటాయి. భూగర్భ జలాలు అడుగంటుతాయి. కానీ కొల్లూరు రామేశ్వర దేవాలయం వద్ద గల ఈ జలగుండం లోని నీరు ఏ మాత్రం తగ్గక పోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నిత్యము ఆ నీటిని పశువుల కాపరులు, వ్యవసాయదారులు, కూలీలు,నీటిని సేవిస్తారు.

**ఎండకాలం కూడా బావిలో నీరు**

ఝరాసంగం మండలంలోని మాచునూర్ గ్రామ శివారులోని శ్రీ రామేశ్వర ఆలయం వద్దగల బావి నీరు ఎప్పుడూ తగ్గకుండా ఉండడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎండాకాలంలో సైతం ఈ బావిలో నీరు భూమికి సమాంతరంగా ఉండడం. విశేషం. చుట్టూ బండ నేల ఉన్నప్పటికీ, ఆయా బావిలోని నీరు ఎప్పుడూ తగ్గకపోవడం అంతుచి క్కని రహస్యంగా మారింది. బావిని సత్పురుషులైన రాందాస్ మహారాజ్, హనుమాన్ దాస్ మహారాజ్ కొన్ని ఏళ్ల క్రితం నిర్మించారని స్థానికులు కథనం. కొంతమంది భక్తులు బావి చుట్టూ సిమెంట్ గోడను నిర్మించారు. ప్రస్తుతం పూర్వపు బొక్కెన తాడు సహాయంతో భక్తులు, గ్రామస్తులు చేదుకొని స్నానాలు చేసి అక్కడే ఉన్న రామేశ్వర శివలింగానికి పూజలు నిర్వహిస్తారు. ఎండాకాలంలో సైతం నీరు తగ్గకుండా భూమికి సమాంతరంగానే ఉంటుంది. ఈ బావి లోతు సుమారుగా 20 ఫీట్లు ఉంటుందని గ్రామస్తుల కథనం. ఈ దేవాలయాల వద్ద మహాశివ రాత్రి. కార్తీక మాసం, పౌర్ణమి, అమావాస్య, శ్రావణ మాసం పండుగ సమయాలో జహీరాబాద్ ప్రాంతం నుంచి కర్ణాటకలోని బీదర్, చించోల్లు, కుంచారం, మన్నె కెల్లి, తదితర ప్రాంతాల భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకుంటారు.

# రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

- కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు
- చలో వరంగల్ సభకు దండుల బైలెల్లి రావాలి
- దౌల్తాబాద్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు యాదవ రెడ్డి



**రాయపోల్ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.** ఈనెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులుదౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్ లఫోరం అధ్యక్షులు సర్వు గారి యాదవ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన తిరుమలాపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందించి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా గుర్తింపు తెచ్చిన ఘనత కెసిఆర్ కి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన 16 నెలల పాలనలో ప్రజలు రైతులు హరిగోసపడుతున్నట్ల ఆయన గుర్తు చేశారు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు నిర్బంధాలతో టీబీఆర్ఎస్ శ్రేణులను భయపడే విధంగా పాల్పడుతుందని. బీఆర్ఎస్ పార్టీ కి ఉద్యమాలు కొత్తకాదనీ ఉద్యమాల నుంచి వచ్చిన పార్టీ అని పోరాటాలు ప్రజా ఉద్యమాల గడ్డ దుబ్బాక నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వరంగల్ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుగెత్తిపోయారని ఆ పార్టీ సొంత సర్వేలో మళ్ళీ కేసీఆర్ రావాలని తేలిపోయిందని దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆదరణ కోలోయిందన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు నిరసనగా ఈనెల 27న వరంగల్ లో జరిగే బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభకు కెసిఆర్ హాజరవుతున్నాడని గ్రామ గ్రామాన గులాబీ సైనికులు దండులా బయలుదేరి సభను విజయవంతం చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ సత్తాను చాటిచెప్పి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పే విధంగా సభను జయప్రదం చేయాలని పేర్కొన్నారు

# కల్యానానికి గోటి తలంబ్రాలు అందజేసిన జడ్జి ప్రియాంక

- రామకోటి రామరాజు నిరంతర రామసేవ అమోఘం
- గజ్వేల్ సివిల్ జడ్జి ప్రియాంక



**రాయపోల్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** భద్రాచల సీతారాముల కల్యానానికి 250కిలోల గోటి తలంబ్రాలు అందించిన ఘనచరిత్ర కల్గిన శ్రీరామకోటి భక్త సమాజం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఈ నెల 22న జరిగే సీతారామ, ఉమామహేశ్వరుల కళ్యానానికి కూడా గోటి తలంబ్రాలు అందించాలని సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా గురువారం నాడు అడిషన్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ప్రియాంక గారు గోటి తలంబ్రాల కార్యక్రమం పాల్గొని రామనామ స్మరణ చేస్తూ వడ్లను ఓలిచి తలంబ్రాలుగా చేసి రామకోటి రామరాజు గారికి అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈ గోటి తలంబ్రాల్లో పాల్గొనడం ఎంతో అదృష్టం అన్నారు. రామకోటి రామరాజు కృషివల్లే భద్రాచల రాములవారి కల్యానానికి కూడా గోటి తలంబ్రాలు అందించానని, అదే విదంగా గజ్వేల్ లో జరిగే సీతారామ, ఉమామహేశ్వరుల కళ్యానానికి కూడా భక్తితో ఓలిచి అందంచానన్నారు. రామభక్తితో రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి, అందరిని ఇందులో భాగస్వాములను చేయడం అయన రామభక్తి అభినందనీయం అన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్య లక్ష్యం

- మాస్టర్ మైండ్ పాఠశాలలో గ్రాడ్యుయేట్ డే - పాఠశాల కరస్పాండెంట్ రఘువేందర్ రెడ్డి




**జగదేవపూర్: ఏప్రిల్17(ప్రజాజ్యోతి)** పిల్లలకు చిన్నప్పుడే క్రమశిక్షణతో కూడిన విద్య విద్యను అందించడమే పాఠశాల లక్ష్యమని మాస్టర్ మైండ్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో మాస్టర్ మైండ్ పాఠశాలలో గ్రాడ్యుయేట్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు చేసిన సంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పుడే పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్య అందించడం వల్ల తమ అనుకున్న స్థాయికి చేరుకోవడం సులభం అవుతుందన్నారు. గ్రాడ్యుయేషన్ లక్ష్యంగా పిల్లలకు విద్యను అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం దిశగా పిల్లలకు విద్య బోధన సాగించడం పాఠశాల లక్ష్యమన్నారు. కన్నవారి కలలను తీర్చడం పాఠశాలకు మంచి పేరు తీసుకురావడమే విద్యార్థుల లక్ష్యమన్నారు. సంస్కృతి కార్యక్రమంలో ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందించారు. అలాగే ఉపన్యాస పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు దండులా కదులుద్దాం

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్ డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి





**జగదేవపూర్: ఏప్రిల్17(ప్రజాజ్యోతి)** బిఆర్ఎస్ ఇరవై ఐదు ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న జరిగే సభకు గులాబీ శ్రేణులు దండులా కదిలి రావాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్ డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం జగదేవపూర్ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని కేశిరెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలలో వ్యతిరేకత వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ అస్తులు ప్రజలవి అని కాంగ్రెస్ పార్టీ సొత్తు కాదని, తెలంగాణ అస్తులను దోసేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. మహిళలకు తులం బంగారం, స్కూట్నీలు అందించకుండా మభ్య పెడుతున్నారని ఆరోపించారు. మళ్లీ బిఆర్ఎస్ కు మంచి రోజులు రాబోతున్నాయని కార్యకర్తలు అధైర్యపడొద్దని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలో గెలిచే వారికే టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను, వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకపోవాల్సిన అవసరం బిఆర్ఎస్ కార్యకర్త లపై ఉందన్నారు. నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గుముఖం పట్టిందన్నారు. కాంగ్రెస్ అంటేనే కరువుకు చిరునామా అని, దాచుకోవడం దోచుకోవడమే కాంగ్రెస్ నేతల నైజమన్నారు. ఎల్కతుర్తి రజతోత్సవ సభకు ప్రతి గ్రామము నుండి చీమలదండులా కదలాలని కోరారు. తెలంగాణలో భవిష్యత్తు బిఆర్ఎస్ దేనని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ లు ఉపేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు నరేష్, చంద్రశేఖర్, యాదగిరి, కవిత, రాజు, దర్గయ్య, కిరణ్ గౌడ్, యాదవరెడ్డి, ఏక్బాల్, నాగరాజు, నాయకులు దుర్గారెడ్డి, బాలకిషన్, యశ్వంత్ రెడ్డి, జయమ్మ, వెంకటయ్య, ఎల్లయ్య, కనకయ్య, మహేష్, బాబు, బాలకిసాన్, రాజు, ఐలయ్య, మహేష్, హరి, లింగం, బాపురెడ్డి, ఐలం తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను భూ భారతి చట్టం

- జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూ భారతి అమలు



**( నంగునూరు) ప్రజా జ్యోతి** దశాబ్దాలుగా ఉన్నటువంటి అన్ని రకాల భూ సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం 2025 పరిష్కారం చూపుతుందని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్(లోకల్ బాడీస్), హామీద్(రెవెన్యూ) తెలియజేశారు.భూ సమస్యల పరిష్కారం దిశగా ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి చట్టానికి రూపకల్పన చేసి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14న నాలుగు జిల్లాల్లోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు.దీనిపై అన్ని మండల కేంద్రాల్లో అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నారు. గురువారం సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ సరిత ఆధ్వర్యంలో భూ భారతి చట్టం అమలు గురించి మండల రైతులకు ఎల్ఈడి తెరల ద్వారా వివరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎసి ఎల్బి గరిమా అగర్వాల్ మాట్లాడుతూ...భూ సమస్యలను పరిష్కరించేలా భూభారతి లాంటి చారిత్రాత్మక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని, ఈ చట్టం గురించి సంపూర్ణ అవగాహనను ప్రజలకు కల్పించే దిశగా ఇదే తరహా అవగాహన సదస్సులను ఏప్రిల్ 17 నుంచి 30 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.గతంలో భూమి విషయంలో తహసీల్దార్ లేదా ఆర్డిఓ వద్ద తీసుకున్న నిర్ణయం సరైంది కాదని భావించిన పక్షంలో నేరుగా అప్పిలు చేసుకునే అవకాశం లేకపోగా సివిల్ కోర్టుకు ఆశ్రయించాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు తహసీల్దార్ వద్ద మ్యుటేషన్ పై అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటిని 7 రోజుల లోగా దరఖాస్తు చేసినట్లయితే, అక్కడే వారు నోటీసు జారీ చేసి పూర్తి విచారణ చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని. మ్యుటేషన్ జరిగిపోయిన పక్షంలో ఆర్డిఓ వద్దకు వెళ్లవచ్చని దానిపై కూడా అభ్యంతరాలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ వద్దకు అక్కడ నిర్ణయంపై కూడా అభ్యంతరం ఉన్నట్లయితే ల్యాండ్ ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని అన్నారు.నోటీసు స్థితిని బట్టి 7 నుంచి 90 రోజుల్లోగా పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈనామ్, సీలింగ్, భూదాన్, వక్ఫ్, చట్టాలను, ల్యాండ్ పర్చేస్ స్కీంలను భూభారతి లో పొందుపరచడం జరిగిందని, సాదాబైనామా గురించి సెక్షన్ 6 లో స్పష్టంగా వివరించిందని, 12 సంవత్సరాల వరకు పొజిషన్ లో ఉన్నట్లయితే దానిపై చర్యలు తీసుకోవడానికి ఆర్డిఓ నిర్ణయాధికారిగా ఉంటారన్నారు.ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే ప్రతి భూమికి జియో భూధార్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని అదే విధంగా ప్రతి గ్రామంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రికార్డులను కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కొందరు రైతులు లేవనెత్తిన పలు భూ సమస్యలకు దశల వారీగా ఎంక్వయిరీ చేస్తూ... పరిష్కారం చూపుతామని అధికారులు తెలిపారు. గతంలో గాని భవిష్యత్ లో గాని ఎవైనా తప్పులు జరిగితే ఈ భూ భారతి చట్టంలో ధరఖాస్తు పెట్టుకొని సవరించుకోవచ్చని పేర్కొన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఏ వ్యక్తికి ఎంత భూమి ఉందో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కొద్దరకాస్తు పెట్టుకొని తెలుసుకోవచ్చని ఇది రైతుల చట్టంగా పనిచేస్తుందని అధికారులు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు హమీద్, గరిమా అగర్వాల్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, డిఎల్పిఓ వెంకట్ రెడ్డి, డిపిఓ దేవకిదేవి, ఏవో గీత, ఎంపీడీవో లక్ష్మప్ప తహసిల్దార్ జిసరిత,ఆర్ ఐ లింగం పిఏసిఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి టీపిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తప్పెట శంకర్,పలు గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**సిర్గాపూర్ ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని చిన్న ముబారక్ పూర్ గ్రామనికి చెందిన బస్వరాజ్ ఖేడ్ మున్సిపల్ లో వాటర్ సప్లై సూపర్వైజర్గా విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వారి అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. అనంతరం వారి భౌతిక దేహానికి పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతో తోపాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, అశోక్ పాటిల్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బి.రామ్ రెడ్డి, రాజన్న, యాదవ్ రెడ్డి, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్, జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మొన్న ఆటు..ఇవాళ ఇటు

- దౌలాపూర్ బిఆర్ఎస్ నేతల తీరు



**జగదేవపూర్: ఏప్రిల్17(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం దవలాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపసర్పంచ్ భాస్కర్, సీనియర్ నాయకులు దేవేందర్ ఇటీవల డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా గురువారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో బిఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో మళ్లీ తిరిగి తమ సొంత గూడు అయిన బిఆర్ఎస్ లో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాకముందే పార్టీల నేతలు ఫిరాయింపులు చేస్తున్నారు. ఇందులో భాగంగానే దౌలాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నేతలు వారం రోజుల క్రితం కాంగ్రెస్ లో చేరి తిరిగి మళ్లీ టిఆర్ఎస్ లో చేరారు. వారికి ఏఎంసి వైస్ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది ఏళ్లుగా బిఆర్ఎస్ లో ఉండి పార్టీ బలోపేతానికి గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని తెలిపారు. మళ్ళీ సొంత గూడుకు చేరడం సంతోషంగా ఉందని చెప్పారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**రాయపోల్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన వడ్ల ఎల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఉప సర్పంచ్ అందె రాజిరెడ్డి బాధిత కుటుంబాన్ని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా సహాయం అందించేందుకు ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంపల్లి వినోద్,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిటుకుల స్వామి,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పంచమి రామస్వామి,సూరంపల్లి ప్రభాకర్, సూరంపల్లి పర్శరాములు,మిద్దె బాబు, తిప్పగౌని సత్యనారాయణ గౌడ్, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్ద

నర్మేటలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం



**( నంగునూరు) ప్రజా జ్యోతి** నర్మెట లో పాలమకుల పి ఎ సి ఏస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పి ఏ సీ ఏస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ తిరుపతి సి ఇ ఓ రాజేందర్ , సెంటర్ ఇన్చర్జి యాదగిరి, గ్రామ కార్యదర్శి సురేష్ రెడ్డి , ఏ ఈ ఓ పవన్, నర్మెట ఇన్చార్జులు, చిట్యాల తిరుపతి ,రాయిలి కుమార్,మరియు రైతులు, హమాలి సంఘం పాల్గొన్నారు

## పదవి విరమణ చేసిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం





యాలాల్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి : యాలాల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీహెచ్ ఎం ప్రధానోపాధ్యాయు రాలుగా పనిచేసి పదవీ విరమణ పొందిన మాధురిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ శివకుమార్, సీనియర్ నాయకులు ఆశన్న, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య పాల్గొని ప్రసంగించారు. వారు అకుంఠిత దీక్షతో విద్యార్థులకు విద్యను అందించారన్నారు. వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని కొనియాడారు. సర్వీసు మొత్తంలో అత్యంత తక్కువ సెలవులు ఉపయోగించి అందరి మన్ననలు పొందిన వ్యక్తి అని వారి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉన్నత విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100 శాతం విజయం సాధించారని సభ లో వక్తలు కొనియాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రధానంగా ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని పేర్కొన్నారు. ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలంటూ వారు ఆకాంక్షించారు.

## భూ భారతితో భూముల హక్కులు భద్రం

- భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి
- షాద్ నగర్‌లో భూభారతి 2025 చట్టంపై భారీ అవగాహన సదస్సు
- షాద్ నగర్ ఆర్డీఓ ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో సదస్సు
- సదస్సుకు హాజరైన ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, రైతులు, నాయకులు, మీడియా ప్రతినిధులు





నందిగామ, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి–2025 చట్టంతో రైతుల భూముల హక్కులు భద్రంగా ఉంటాయని, రైతుల మేలు కోసం భూ సమస్యల సత్వర పరిష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో స్థానిక ఆర్డీఓ ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో జరిగిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సుకు కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, సబ్ రిజిస్టర్ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు నాయకులు మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అవగాహన సదస్సును ఉద్దేశించి కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ..భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టంలోని ముఖ్యం శాలను కలెక్టర్ వివరించారు. ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. న్యాయ సేవ సంస్థలు, ఇతర సంస్థలు, వ్యవస్థల ద్వారా పేదలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి, మహిళలకు ఉచిత న్యాయసహాయం, సలహాలు ఈ చట్టం ద్వారా అందించాలన్నారు. ముఖ్యంగా తహసిల్దార్లు చట్టంలోని ప్రతీ అంశంపై అవగాహన సాధించాలన్నారు. మ్యూటేషన్లు, జారీ చేసిన పాస్‌పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో లేదా కలెక్టర్‌కు అప్పీలు చేసుకునేలా రెండు అంచెల అప్పీలు వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. వారసత్వంగా సంక్రమించే భూముల మ్యుటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై సూచనలు చేశారు.

**భూ సమస్యల సత్వర పరిష్కారం..** భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. భూభారతి కీలక అంశాలలో భాగంగా ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు, రికార్డులలో తప్పుడు సవరణకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులు నమోదు చేయించు కోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యూటిషన్ కొనుగోలు దానం తనక బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టేదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ మరియు మ్యూటిషన్ ఒకేరోజు జరిగిపోతుందని తెలిపారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ మరియు మెడిటేషన్ ప్రక్రియ గురించి పలు విషయాలను వివరించారు. వలసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ చేసి హక్కుల రికార్డులు మ్యూటిషన్ చేస్తారని నిర్ణీత వ్యవధిలో తహసిల్దార్ మ్యూటిషన్ చేయకపోతే డీమ్డ్ మ్యూటిషన్‌గా పరిగణించబడుతుందని తెలిపారు. పాత పాస్ పుస్తకం ఉంటే అందులో నమోదు చేయడం లేదా కొత్త పాస్ పుస్తకం జారీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే సివిల్ లేదా రెవిన్యూ కోర్టు తీర్పులోక్ అదాలత్ అవార్డు అసైన్మెంట్ పట్టా 38 సర్టిఫికెట్ 13బి సర్టిఫికెట్ ఓఆర్సి సేల్ సర్టిఫికెట్ మొదలగు వాటి ద్వారా హక్కులు సంక్రమిస్తే ఆర్డీఓకు దరఖాస్తు చేసుకుంటే హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. ఇక సాదా బయినామాల క్రమబద్ధీకరణ విషయంలో 2014 జూన్ రెండు కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాదాభాయి నామ ద్వారా కొనుగోలు చేసి గత 12 ఏళ్లుగా అనుభవంలో ఉంటూ 2020 నుండి ఆ మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం సన్నచిన్న కారు రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీవోలు విచారణ చేసి అరత ఉన్నవారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని హక్కుల రికార్డులు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం ఇస్తారని తెలిపారు. ఇందులో ముఖ్యంగా రెండు అంచల అప్పులు వ్యవస్థ ఉంటుందని తెలిపారు తహసిల్దార్ జారీచేసిన పాస్ పుస్తకాలు లేదా భూదార్‌పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ డివి జనల్ అధికారికి అప్పిలు చేసుకోవచ్చు రెవెన్యూ డివిజనల్ అధికారి ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే జిల్లా కలెక్టర్కు రెండవ అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా భూమి హక్కుల రికార్డులు భూభారతి పోర్టల్ లో అందరికీ అందుబాటులో ఉంటాయని అందరికీ వాటి నకల్ తీసుకోవచ్చని తెలిపారు.

**సమస్యలపై పరిష్కారం కోరిన ప్రజలు, రైతులు :** షాద్ నగర్ మున్సిపాలిటీలో జరిగిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు నాయకులు ప్రజలు జిల్లా కలెక్టర్‌ను పలు విషయాలు సమస్యలు ప్రస్తావించి పరిష్కార మార్గాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ప్రజలు అడిగిన ప్రశ్నలకు సావధానంగా సమాధానం చెప్పారు. విల్లర్ల గ్రామ నాయకుడు నరసింహారెడ్డి, మైనార్టీ నాయకులు ఇబ్రహీం, లైబ్రరీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, క్యూసెట్ శీను, సీనియర్ జర్నలిస్టులు, సంజీవ్ కుమార్, రాఘవేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, బోవ యాదయ్య తదితరులు జిల్లా కలెక్టర్ ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. ఇందులో ముఖ్యంగా ధరణి స్లాట్ బుకింగ్ సందర్భంగా చెల్లించిన రుసుము డబ్బులు తిరిగి ఇవ్వలేదని, కాస్తుల కాలం ఉంటుందా లేదా అని, ఆయా భూముల సమస్యలకు పరిష్కారం, విరాసత్, సాదా బైన, వీలునామ తదితర అంశాలకు సంబంధించిన ప్రశ్నలను కలెక్టర్కు సంధించారు. అదేవిధంగా చాలామంది తమ వ్యక్తిగత భూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్డీవో ఎన్ ఆర్ సరిత, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీత, ఎమ్మార్వో పార్థసారథి, వ్యవసాయ శాఖ ఏడి రాజారత్నం, ఎంపీడీవో బన్సీలాల్, ఏఈలు నిశాంత్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ఆయా గ్రామల కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## కుల వివక్షకు మరో ప్రాణం బలి... ఈ మారణహోమం ఆగేదెన్నడు..?

- మల్లీశ్వరికి న్యాయం చేయాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ
- కులాంతర – మతాంతర వివాహాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు
- పరిగి ప్రజాసంఘాల నాయకులు




పరిగి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : మల్లేశ్వరి ఆత్మహత్యకు కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని బుధవారం రాత్రి పరిగిలో మంచనపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటయ్య , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద నాయక్, బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, స్వేరోస్ ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నాపూర్ శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, టీఎం. టి.ఎఫ్ పరిగి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నరేందర్, దళిత శక్తి ప్రోగ్రాం నాయకులు కృష్ణ, బహుజన నాయకులు సాలాటి వెంకటేష్, మక్తల సింగం, బంగారు గల్లా వినోద్ కుమార్ తదితరులు పాల్గొని కుల వివక్షకు మరో ప్రాణం బలి ఈ మారణహోమం ఆగేదెన్నడు? అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో సంక్షేమ గురుకులాల్లో చదివిన మల్లీశ్వరి అనే ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో గత ఏడేళ్లుగా నర్స్ గా పనిచేస్తున్నదని, తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు, ఈమెఆ కుటుంబానికి అండ జాన్ రెడ్డి అనే ఒక వ్యక్తితో గత ఏడేళ్లుగా ప్రేమించి తప్పకుండా పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో గుడ్డిగా నమ్మిందని తక్కువ కులం వాళ్లతో పెళ్లేంది, మన పరువు ఏమైతది అని బంధువులంతా అంటున్నారని అతను ఈమెకు తెలియకుండా వేరే అమ్మాయిని ప్రేమించి పెళ్ళి కూడా చేసుకున్నాడని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఈమె అన్ని ప్రయత్నాలు చేసి, అవమానానికి గురై రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నదని, శవంతో ధర్నా పోలీసుల కేసులు, బెదిరింపులు, తల్లిదండ్రుల రోదనలు, రాజీ కమ్మని ఒత్తిళ్లు పేదలకు కొత్త కాదని ఇప్పటికీ కూడా నిందితులు 'పరారీలో' నే ఉన్నారని ప్రజాసంఘాలు నాయకులు ఆగ్రహించారు. జాన్ రెడ్డి కుటుంబ సభ్యుల పేర్లు, బంధువుల పేర్లు ఎందుకు ఇంకా పెట్టలేదని కారకులైన ప్రతి ఒక్కరిని ఎఫ్ఐఆర్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఆమె శవం బుదవారం రాత్రి వరకు ఇంట్లోనే వుందని పోలీసుల స్పందన కోసం బంధువులు వేచి చూస్తున్నారని గతంలో దళితులపైన ఎన్నో దాడులు మిర్యాలగూడ ప్రణయ్, సూర్యాపేట వ్యక్తి , కానిస్టేబుల్ నాగమణి (ఇబ్రహీం పట్నం), వికారాబాదు నాగరాజు, మంథని మధుకర్ ఇంకా చాలా మంది... ఈ కులాంతర–మతాంతర వివాహాల్లో ప్రాణాలు కోల్పోయారని, ప్రభుత్వాలు ఈలాంటి వివాహాలను (నామ్ కే వాస్తే గా )ప్రోత్సహించినా ఈ బలవన్మరణాలు ఆగడం లేదని ఆరోపించారు. మహిళలపై అన్ని సామాజిక వర్గాల మహిళలపై జరుగుతున్న దాడులు మరొక బలమైన పోక్సో చట్టం లాగా ఏ కులము అమ్మాయి పైన దాడి జరిగిన వారి మరణానికి కారణమైన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఒక నూతన చట్టానికి శ్రీకారం చుట్టాలని అదేవిధంగా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకురావాలని జాన్ రెడ్డి ఎక్కడున్నా పట్టుకొని చట్టం ప్రకారం శిక్షించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వాలు పోలీస్ వ్యవస్థ నిమ్మకు నీరు ఎత్తన్నట్టు ఉంటే గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వివిధ పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామనీ తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, హరికృష్ణ, నిల్ రాజు, ప్రభాకర్, నరేష్, జపర్ పల్లి ఆనంద్, యాదిరం, కొత్తపల్లి నవీన్, రామకృష్ణ, శివ, మనోజ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం

- గత ధరణిలో వారసత్వ భూములు అమ్ముకోవడానికి ఇబ్బందిగా ఉండేది
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు నాడు భూభారతి అమలు కావడం గొప్ప విషయం
- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్








వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో ఉపయోగపడ ుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతిని చేపట్టడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని గ్రహించిన ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి–2025 చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. రైతులు తమ సొంత అవసరాలు ఆడపిల్లల పెళ్లిళ్ల ఖర్చుల నిమిత్తం వారసత్వంగా వచ్చిన భూములను అమ్ముకోవడానికి గత ధరణి–2020 తో ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. ధరణి చట్టం కారణంగా నెలల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగేదని ఆయన అన్నారు. గతంలో 18 లక్షల ఎకరాల భూమిని, ప్రభుత్వ స్థలాలతో పాటు వారికి నచ్చే విధంగా మార్చేసి పార్ట్–బి పేరుతో ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ఆయన తెలిపారు. ధరణి ఇబ్బందులను గుర్తించి తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్న మాటకు కట్టుబడి రైతులకు , అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రోజుకు రెండు మండలాల చొప్పున అధికారులు పర్యటించి భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి అధికారులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు శిథిలావస్థలో ఉన్న పరిగి తాసిల్దార్ నూతన కార్యాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు, నిర్మాణ పనులు చేపట్టాల్సిందిగా మంత్రి తెలిపారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారా ఈ దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పుట్టిన రోజు నాడే భూ భారతి అమలులోకి రావడం నిజంగా గొప్ప విషయం. తల్లితో బిడ్డది బంధం అయితే భూమితో రైతుది అనుబంధం అన్నారు. గత ప్రభుత్వ పెద్దలు భూమితో రైతు అనుబంధాన్ని దూరం చేయడానికి ధరణి అనే మాయను తీసుకువచ్చారని, వేలాది ఎకరాల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల భూములను లాక్కున్నారని అన్నారు. గ్రామాలలో కుటుంబాల మధ్య, అన్నాతమ్ముళ్ళ మధ్య చిచ్చు పెట్టించి వారి మధ్య విభేదాలను సృష్టించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామి ఇచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఇప్పుడు రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు, భూమితో రైతుకు ఉన్న అనుబంధం అర్థమవుతుందని ఆయన అన్నారు. భూ భారతి అమలుతో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయన్నారు. ధరణితో రైతుల గుండెల్లో రైళ్ళు పరిగెడితే భూ భారతితో రైతులు గుండెల మీద చేయి వేసుకుని హాయిగా నిద్రపోవచ్చని ఆయన అన్నారు. హైదరాబాద్ దగ్గర ఉండడంతో మన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్ళినా భూముల రేట్లు కోట్లలో ఉన్నాయి. అమాయకులైన రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుంది. భూ భారతితో మీ భూములకు 100 శాతం భద్రత ఉంటుంది. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదు. భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయి. సామాన్యులకు కూడా అర్థమయ్యే విదంగా సరళంగా డిజైన్ చేశారని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారని, మీకు ఇంకా అనుమానాలు ఉంటే రెవెన్యూ అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని స్పీకర్ రైతులకు సూచించారు. రైతుల సంక్షేమంతో పాటుగా దేశ రక్షణ విషయంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రెవంత్ రెడ్డి చొరవ చూపారు. ఇదే పూడూరు మండలం రామగుండం అటవీ ప్రాంతంలో నావీ రాడర్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వ పాలకులు కేంద్రం నుండి నష్టపరిహారం డబ్బులు తీసుకుని తరువాత మాట మార్చితే ముఖ్యమంత్రి ముందుకొచ్చి దేశ రక్షణ మన ప్రాధాన్యత అని భూమిని ఇచ్చి రాడర్ స్టేషన్ కు శంఖుస్థాపన చేయించారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని దేశ చరిత్రలో మొదటి సారిగా 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు. ఈ సందర్భంగా శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి, శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి, బయ్యాని మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తూనే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. భూ భారతి ద్వారా కొత్త ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తీసుకొని వచ్చి భూ సమస్యలు సులభతర పరిష్కారానికి నాంది వేయడం శుభ పరిణామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లు భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్లు భరత్ గౌడ్, లక్ష్మీనారాయణలతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### అకాల వర్షాల వల్ల మామిడి, బొప్పాయి తోటల

## నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్





నందిగామ, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి) : ఫరూఖ్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో అకాల వర్షాలు, తీవ్ర గాలుల వల్ల 32 ఎకరాల కౌలు మామిడి రైతు శ్రీనివాస్ గౌడ్, 4 ఎకరాల బొప్పాయి తోట రైతు పసుల జంగయ్య తోటలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సందర్శించి పరామర్శించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మొన్న పడిన అకాల వర్షాల వల్ల కౌలు రైతు శ్రీనివాస్ గౌడ్, బొప్పాయి తోట రైతు పసుల జంగయ్య ను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పసల్ బీమా యోజన పథకం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంప్లిమెంటేషన్ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అధికారులు తోటలను సందర్శించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. హార్టికల్చర్ ఆఫీసర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, చేగు సుధాకర్ అప్ప, అత్తాపురం మహేందర్ రెడ్డి, భాను, మహేందర్ రెడ్డి, కరెడ్ల నరేందర్ రెడ్డి, రాజు నాయక్, తదితరులు ఉన్నారు.

## శిథిలావస్థలోని తహసిల్దార్ భవనంకు మోక్షం

- భవనా నిర్మాణానికి నిధులను మంజూరు చేసిన మంత్రి పొంగులేటి
- వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్‌కు ఆదేశం



పరిగి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : పరిగి పట్టణములో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తోపాటు ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అదనపు సౌకర్యాలతో చేసిన నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం పరిగి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. పరిగి మండల తహసిల్దార్ కార్యాలయం గత 100 సంవత్సరాల క్రితం నిర్మించిన పురాతన భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి నూతన భవనం నిర్మాణం గురించి వినతి పత్రం అందించారు. దీనిపై స్పందించిన మంత్రి నూతన భవన నిర్మాణానికి కావాల్సిన నిధులను మంజూరు చేయించి వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ను ఆదేశించారు. మంత్రి పొంగులేటి పరిగి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే నివాసంలో మధ్యాహ్న భోజనం చేసి అనంతరం పూడూరు మండల కేంద్రంలో భూభారతి పోర్టల్ అవగాహన సదస్సు కార్యక్రమానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి అనుముల.తిరుపతి రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ పాదయాత్ర



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ బస్తీ లలో నూతనంగా చేపట్ట బోయే సీసీ రోడ్డు, డ్రైనేజీ పలు సమస్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బస్తిల్లో పలు చోట్ల స్ట్రీట్ లైట్లు లేక చీకట్లో నడవాల్సిన పరిస్థితి నెలకొందని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా,మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి జిఎం బ్రిజేష్, డిజిఎం నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, గఫర్, సాయికిరణ్ గౌడ్, మహేష్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సత్యనారాయణ, నరసింహ, నర్సింహా రెడ్డి, దస్తగిరి, రజాక్, అలీ, శ్రీనివాస్, అశోక్, రేణు, రమేష్, నాగేశ్వరరావు, రామకృష్ణ, శేషరావు, ప్రవీణ్, గౌతమ్,గిరిజ, లక్ష్మి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాసా ఎన్ఎస్ఎస్ స్పే సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో శ్రీ చైతన్య అవార్డుల పంట



అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : నాసా ఎన్ఎస్ఎస్ స్పే సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025 లో కేశవపురి బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరచి అవార్డుల పంట పండించారు. అంతర్జాతీయ స్థాయిలో మొత్తం 25 దేశాల నుండి విద్యార్థులు స్పే పోటీ పరీక్షల్లో పాల్గొనగా ఎంపికైన మొత్తం 60 ప్రాజెక్టుల్లో అవార్డులు ప్రకటించగా అందులో జాతీయస్థాయిలో అత్యధికంగా 30 ప్రాజెక్టులకు అవార్డులు శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు దక్కించుకోవడం గర్వించదగ్గ విషయమని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు.ఈ సందర్భంగా కేశవపురి బ్రాంచ్ లో అభినందన సభ ఏర్పాటు చేసి అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు.ఈ సందర్భంగా ఏజీఎం సతీష్ మాట్లాడుతూ భవిష్యత్తులో జనాభా పెరిగి మానవులు నివసించడానికి భూమిపై నివాస స్థలం కరువైతే అంతరిక్షంలో మానవుడు నివసించేందుకు ఎలాంటి అనుకూల పరిస్థితులు ఉన్నాయని, ఏమైనా ప్రతికూల పరిస్థితులు ఉంటే వాటిని ఎలా అధిగమించాలి, ఎలాంటి టెక్నాలజీతో ఇంటి నిర్మాణాలకు అంతరిక్షంలో అనుకూలంగా ఉంటుందనే విషయాలపై తమ శ్రీ చైతన్య విద్యార్థులు పరిశోధనలు జరిపి ప్రాజెక్టులు రూపొందించడంలో సఫలీకృతులయ్యారని అందుకుగాను 30 అవార్డులు దక్కించుకోవడం నిదర్శనం అన్నారు. అనంతరం కేశవపురి బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యార్థులను విద్యారంగంలో ముందు వరుసలో ఉంచడమే కాకుండా అన్ని రంగాలపై వారు అవగాహన కల్పించుకొని పట్టు సాధించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. నేడు జాతీయస్థాయిలో తమ విద్యార్థులు 50 శాతానికి అవార్డులను దక్కించుకోవడం గర్వంగా ఉందని,శ్రీ చైతన్య విద్యాసంస్థల సమిష్టి కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నూటికి నూరు శాతం శ్రీ చైతన్య విద్యార్థులు అవార్డుల పంట పండించేలా కృషి చేస్తామన్నారు.ఈ ఫలితాలు ఒక్క రోజుతో సాకారం కాలేదని శ్రీ చైతన్య విద్యా సంస్థ అకుంఠిత దీక్షతో విద్యార్థులను విజయాల వైపు తీసుకువెళ్లేందుకు నిరంతరం కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్, డీన్ అలీ అహ్మద్, నాసా ఇన్చార్జ్ మోతిలాల్, శృతి, ఉపాధ్యాయ బృందం,సిబ్బంది పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలను పెంచాలి

**– జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**




**ధర్మపురి(ఏప్రిల్ 17)ప్రజా జ్యోతి :** గురువారం జగిత్యాల జిల్లా ధర్మపురి ఏరియా హాస్పిటల్ ను మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ధర్మపురిలోని గైనకాలజిస్టు, మత్తు వైద్య నిపుణులు, డాక్టర్లు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల ఉన్న వెల్గటూర్, బుగ్గారం మండల పరిసర ప్రాంతాల నుంచి గర్భవతులను ఎక్కువగా సాధారణ కానుపూలకు తరలించవలెననీ ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎంలకు నిర్దేశిత లక్ష్యాన్ని విధించారు. గర్భవతిగా నమోదు చేసినప్పటి నుంచే వారిని మోటివేట్ చేయవలెనని సూచించారు. పౌష్టికాహారం తీసుకుంటూ యోగా లాంటి ఎక్సర్సైజులు చేస్తే సాధారణ కానుపులు సులభమేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ రవి, డి సి హెచ్ డాక్టర్ రామకృష్ణ, హెచ్ ఈ వో రాజేశం, సూపర్వైజర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**




**కొడిమ్యాల, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి) :** ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ ఎటువంటి కటింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు.కేసిఆర్ అధికారంలో ఉన్నపుడు వరి వేస్తే ఉరి అన్నారు.కాని ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు క్వింటాల్ కి 500 బోనస్ ఇస్తూ రైతులకు ప్రోత్సాహం ఇస్తోందన్నారు.గతంలో నియోజకవర్గంలోని రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఒక్క గుంట కూడా ఎండకుండా సాగునీరు అందించమన్నారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మెన్ మేనేని రాజనర్సింగరావు, ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ఎంపీడీఓ స్వరూప, నాయకులు నారాయణ, ప్రభాకర్ రెడ్డి, గాజుల శంకర్, అజయ్ పాల్గొన్నారు.

## డిజిటల్ తరగతి గదులు ప్రారంభం



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి) :** కాశ్మీర్ గడ్డ లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్మార్ట్ డిజిటల్ తరగతి గదులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ పాఠాల ద్వారా విద్యాబోధనతో విద్యార్థులకు త్వరగా అవగాహన వస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు మెళకువలతో పాఠాలను బోధించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, జిమ్నాస్టిక్స్, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చదువు, ఆటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హసీనా ఫాతిమా పాల్గొన్నారు.

## ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు వస్తువుల పంపిణీ



చొప్పదండి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు ఇటుక బట్టీల కార్మికుల పిల్లలకు సార్వజనిక విద్యను అందించడానికి ఆంగ్ల మాధ్యమం లో తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఇటుకబట్టి యజమాన్యాల సౌజన్యంతో ప్రతి విద్యార్థికి స్పోర్ట్స్ ట్రాక్ షూట్, రెండు టీ షర్టులు, టూత్ పేస్టు, టూత్ బ్రష్, కొబ్బరినూనె, నోట్ బుక్స్, సబ్బులు దువ్వెనలు, డ్రాయింగ్ బుక్స్, కేయాన్సు, స్కెచ్ పెన్లను విద్యార్థులకు అందజేశారు. వీరికి తరగతులు ఎండాకాలం సెలవుల్లో కూడా నిర్వహించబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుమ్లాపూర్ ఉన్నతపాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం, సి ఆర్ పి లు వీరేశం, అశోక్ లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



చొప్పదండి, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థి టి. సిద్ధార్థ జాతీయస్థాయి రెస్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ కెసి రావు తెలిపారు. గత అక్టోబర్ నెలలో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి రెస్టలింగ్ పోటీలలో ఈ విద్యార్థి సత్తా చాటి ఎంపికైనట్లు చెప్పారు. ఈనెల 21 నుండి 26 వరకు న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటాడని తెలిపారు. సిద్ధార్థ ను డైరెక్టర్ కేసి రావు, ప్రిన్సిపల్ కాళహస్తి, ఎస్విపి శ్రీనివాస్, జెవిపి ప్రమోదరాజు, ఈనాటి బాలసుందర్రావు, రెస్ట్ లింగ్ కోచ్ వంశీకృష్ణ తదితరులు అభినందించారు.

## విద్యార్థి ఫీజు చెల్లించిన విద్యా ఫౌండేషన్



**చొప్పదండి, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలో గీర్వాణి విద్యాలయంలో చదువుతున్న మారంపెల్లి విశ్వక్సేన (ఎల్‌కెజి) అనే విద్యార్థికి విద్య ఫౌండేషన్ వార్షిక ఫీజు చెల్లించింది. తండ్రిని కోల్పోయి, తల్లికి దూరమైన విశ్వక్ సేనకు ఫౌండేషన్ ఫీజు చెల్లించడం అభినందనీయమని పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యం




**కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి) :** ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్నీ పరిరక్షించాలి.అల్లిపూర్ లో ఘనంగా జై బాపు.. జై భీమ్.. జై సంవిదాన్.. అంబేద్కర్ విగ్రహంతో పాటు, సుభాష్ చంద్ర బోస్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు..కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని,.రాజ్యాంగ ప్రతులతో రాజ్యంగ పరిరక్షణ పాదయాత్ర.కార్యకర్తల్లో ఉరకలెత్తిన ఉత్సాహం.ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డీ.రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్.జగిత్యాల నియోజక వర్గంలోని రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అల్లిపూర్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి కి, జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అల్లీపూర్ అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డితో పాటు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, మండల ఇంచార్జి పై లెందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ప్రతులను ప్రదర్శించారు.

**రక్షిద్దాం..రక్షిద్దాం..**రాజ్యాంగాన్ని రక్షిద్దాం.అంబేద్కర్ ఆలోచన విధానం అమలు చేద్దాం.రాహుల్ గాంధీ నాయకత్వం వర్తిల్లాలి.జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు.వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దారిపొడవున కదిలారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నినాదాల చేస్తూ డీజే పాటల మధ్య అంబేద్కర్ చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు.వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, అంబేద్కర్ చిత్ర పటాలు, రాజ్యాంగ ప్రతులు పట్టుకొని అల్లిపూర్ గ్రామంలో భారీ పాదయాత్ర చేశారు.జీవన్ రెడ్డి అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని రాజ్యాంగ పరిరక్షణ చేపట్టాలంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర చేపట్టారు. తాటి పర్తి జీవన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అల్లిపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యానికి పునాది వేశారు. కుల మతాలకు అతీతంగా పోరాటం చేయడం తో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీజీ, అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని జీవన్ రెడ్డి అన్నారు. బీజేపీ కులం, మతం పేరిట ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకుంటున్నారు.బీజేపీ చాప కింద నీరులా రాజ్యాంగాన్ని నీరుగార్చుతున్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబం మాత్రమే.ప్రతి ఒక్కరు దేశం పై అవగాహన పెంపొందించుకోవాలి.అహింస యుతంగా దేశ స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ స్ఫూర్తిదాయకం.ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని రక్షించేందుకు కృషిచేయాలి.అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదు.అన్ని వర్గాల ప్రజల ఆరాధ్య దైవం.అంబేద్కర్ రాజ్యంగంలో పొందుపర్చిన నిబంధనలతోనే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పొందుతున్న హక్కులు, రిజర్వేషన్లు పొందుతున్నారు. అంబేద్కర్ జీవన విధానం అవగాహన పెంపొందించుకోవాలి. భారత రాజ్యాంగం రక్షించేందుకు రాహుల్ గాంధీ పంచ్ న్యాయ్ లో పార్టీ ఫిరాయింపులు నిరోధించాలి అన్న నిబంధన రాష్ట్రంలో కూడా అమలు చేసేలా కృషి చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. రాష్ట్రంలోనీ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది.ప్రతి అరుడైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు జీవన్ రెడ్డి కృషి చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దు.కష్ట సుఖాల్లో అండగా నిలిచే జీవన్ రెడ్డి వెంట ఉంటామని ముక్తా కంఠం తో నిందించారు. జీవన్ రెడ్డియే మా బలం.బలగం.మా గుండె ధైర్యం. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తాం అని నాయకులు, కార్యకర్తలు నినదించారు. అల్లిపూర్ అభివృద్ధికి జీవన్ రెడ్డి ఎనలేని కృషి చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని మొదటిసారిగా రాయికల్ లో ప్రతిపాదించిన ఘనత జీవన్ రెడ్డిదే.ప్రజల మధ్య ఉండే ప్రజల మనిషి.ఏ సమస్య ఉన్న నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్నారని అన్నారు.జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా జగిత్యాల జిల్లా ప్రజలు తన కుటుంబంగా ప్రజల సేవ చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి నేనున్నాను అని భరోసా ఇస్తున్న ప్రజా నాయకుడు జీవన్ రెడ్డి.కండువా వేసుకునేందుకు భయపడే వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదని నినదించారు.రాహుల్ గాంధీ భారత జోడో యాత్ర చేపట్టి దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి,ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతున్నదని, రాజ్యాంగ రక్షణ కోసం రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారు.స్థానిక సంస్థల్లో నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగకపోతే సహించేది లేదు.కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి.జగిత్యాల అంటే జీవన్ రెడ్డి అనేలా అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో నిలిచారు.పదేళ్ల నుండి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారు.రాజ్యంగంలో పేర్కొన్న నిబంధలనలతోనే శ్రీరాముడు ఆలయం నిర్మించుకున్నాం. రాజ్యాంగాన్ని అందరూ పరిరక్షించుకోవాలిరాష్ట్రంలోని ఏ నియోజక వర్గంలో లేని విధంగా జగిత్యాల నియోజక వర్గంలో అన్ని గ్రామాల్లో రోడ్లు వేసిన ఘనత జీవన్ రెడ్డిదే.కాంగ్రెస్ పార్టీ కి నిజమైన వారసులం మనమే.తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.రాయికల్ మండలంలో అల్లిపూర్ గ్రామం దిక్సూచి. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం అహింసాయుతంగా పోరాటమే కాంగ్రెస్ పార్టీ కి స్ఫూర్తి ప్రజలకు కల్పించే హక్కులకు మూలం భారత రాజ్యాంగం.డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించి, అభివృద్ధికి బాటలు వేశారు.అంబేద్కర్ రాజ్యంగంలో పేర్కొన్న నిబంధనలు తెలంగాణ ఏర్పాటుకు మార్గం వేశాయి. విద్యార్థులు, యువకుల బలిదానాలకు నిలపాలని సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారు.పదేళ్లు టీఆర్ ఎస్ కు అధికారం ఇస్తే తెలంగాణ ఆకాంక్షలు విస్మరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన తర్వాత గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.వంట గ్యాస్ 500 లకే అందిస్తున్నాం సన్న రకాల ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ ఇస్తున్నాం 2014 లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా సీఎం కేసీఆర్ ను ఒప్పించి బోర్నపల్లి వంతెన మంజూరు చేయించిన.అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉంటే ఏ హోదా అవసరం లేదు.ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ మినహా కేవలం జగిత్యాల జిల్లాలో ఇళ్లు లేని నిరుపేదల కోసం భూమి సేకరించి 4000 ఇళ్ల నిర్మాణం చేపట్టినం.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే కాంగ్రెస్ కు, జీవన్ రెడ్డి కి పేరు వస్తుందని కుట్ర పూరితంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెర పైకి తీసుకు వచ్చారు.పదేళ్లు బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఇల్లు అయిన కట్టించారా.పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయక.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ముసుగు వేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతి నియోజక వర్గంలో 3500 ఇళ్లు నిర్మాణం కేటాయించినం. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.రాజ్యాంగ నిబంధనలు పాటించని వారికి కాంగ్రెస్ పార్టీ పేరు ఉచ్చారించే నైతిక హక్కులు లేవు.. రాహుల్ గాంధీ ఆలోచన విధానం మాకు ఆదర్శం.రాహుల్ గాంధీ ప్రధాని గా చేద్దాం.పార్టీ కార్యకర్తల హక్కుల రక్షణకు కృషి చేద్దాం..రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ.అల్లిపూర్ లో సబ్బండ వర్గాల సభ జగిత్యాల జిల్లాకు స్ఫూర్తిదాయకం.ప్రజాస్వామ్యం తో అన్ని వర్గాల హక్కులు సాధ్యం.. భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలం.జగిత్యాల జైత్రయాత్ర లో దున్నేవాడికే భూమి కావాలని నిందించారు.తెలంగాణ పోరాటంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులు ఉన్నారు బీజేపీ లేదని స్పష్టం చేశారు.తెలంగాణ బిల్లు సభలో ప్రవేశ పెడితే కేసీఆర్ సభలో లేరు.త్యాగాలు ఒకరివి భోగాలు ఒకరివి అయ్యాయి..

**సిద్ధాంతం బతకాలి అంటే..జీవన్ రెడ్డి నాయకత్వంలో పని చేయాలి :** అన్ని వర్గాల ప్రజలకు జీవన్ రెడ్డి నాయకుడు.జెండాలు మోసిన వారికే పార్టీ న్యాయం చేస్తుంది.. జీవన్ రెడ్డి జాతీయ స్థాయి నాయకులు.

**రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలి :** రూపాయి నీ ప్రపంచానికి పరిచయం చేసింది జగిత్యాల జిల్లా.జగిత్యాలలో దోపిడికి వ్యతిరేకంగా జైత్ర యాత్ర జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం బీసీ కుల గణన చేపట్టింది. బీసీ ల హక్కుల సాధన కోసం మొదటగా జీవన్ రెడ్డి అండగా నిలిచారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్ళాలని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గోపి రాజిరెడ్డి, గోపు మాధవి, గంగారెడ్డి, తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, ధర రమేష్ బాబు, మాసర్తి రమేష్, తలారి రాజేష్, వెంకట రెడ్డి, మ్యకల రమేష్, కొయ్యడ మహిపాల్, దూలురి సాయి, తంగళ్ల రమేష్, బండ శంకర్, జున్ను రాజేందర్, భేతీ పూర్ణచందర్ రెడ్డి, గొంటి మొగిలి,రాధకిషన్, బీరం రాజేష్, గుండా మధు, నల్ల స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో బస్తీ దావఖాన ప్రారంభం

**టీబీ అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**





**జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి) :** జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేటలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కార్యక్రమంలో భాగంగా 13 లక్షలతో నిర్మించిన బస్తి దవాఖాన ప్రారంభించి, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీబీ అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల) 10 లక్షలతో నిర్మించిన మరుగు దొడ్లను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ప్రమోద్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువాలా జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భారతి రాజయ్య,చుక్క నవీన్, మాజీ ఎంపిటిసి తురగ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, చిరంజీవి ప్రవీణ్, కిషోర్ రెడ్డి, నరేష్, డిఈ మిలింద్, ఏఈ విజయ్, అనిల్ పట్టణనాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

## గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ కరపత్రాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**జగిత్యాల, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో జరిగే గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ కరపత్రాన్ని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ ,23 వార్డు కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్,గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరు ముళ్ళ పవన్, పల్లికొండ ప్రవీణ్ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి,గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవులే సెలవులు ఎంజాయ్

**– విద్యార్థులకు గుడ్ న్యూస్ 55 రోజులకు పైగే వేసవి సెలవులు**



**జగిత్యాల,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి) :** సంవత్సరం పాటు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు వేసవి సెలవులను ఎంజాయ్ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. మరో నాలుగు రోజుల తర్వాత నుంచి సమ్మర్ హాలీడేస్ స్టార్ట్ కాబోతుండడంతో ఆనందంగా ఎదురు చూస్తున్నారు. మరి, ఈ సంవత్సరం తెలుగు రాష్ట్రాల్లో సమ్మర్ హాలీడేస్ ఎప్పటి నుంచి ఎప్పటి వరకు కొనసాగనున్నాయి? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.. రోజురోజుకూ పెరుగుతోన్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఒంటిపూట బడులు కొనసాగుతున్నాయి. మార్చి 15 నుంచి తెలంగాణలో హాఫ్ డే స్కూల్స్ ప్రారంభం కాగా. ఏప్రిల్ 23తో ఇవి ముగియనున్నాయి. ఏప్రిల్ 23వ తారీఖే రాష్ట్రంలోని అన్ని స్కూల్స్కి లాస్ట్ వర్కింగ్ డే. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండనున్నాయి. జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తిరిగి ఓపెన్ కానున్నాయి. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. దీంతో స్కూల్స్కు నెలన్నరకు పైగా వేసవి సెలవులు ఉండనున్నాయి. ఇదే జరిగితే సెలవులు పొడిగింపు ఇప్పటికే రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. మే నెల రాకముందే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇదే పరిస్థితి జూన్ మూడో వారం వరకు కొనసాగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో జూన్ మూడో వారం వరకు ఎండల తీవ్రత కొనసాగితే స్కూల్స్‌కు సమ్మర్ హాలిడేస్‌ను పొడిగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనిపై అప్పటి పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్




**జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి) :** జగిత్యాల పట్టణ 8వ వార్డు భవానినగర్ లో 14లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్ ,గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య,వార్డు నాయకులు ఎల్ జీ రమేష్,గోపి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమీక్ష సమావేశం




**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి) :** జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ పంచాయతీ రాజ్, వెటర్నరీ, హెల్త్ అధికారులతో మరియు జగిత్యాల పురపాలిక సంఘ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. సమీక్షలో చర్చించిన అంశాలు తెలంగాణ రాష్ట్రంలో మంజూరైన పల్లెదావకాన బస్తీ దావకానాల పూర్తి అయిన, కావల్సిన పనుల పురోగతిపై చర్చించడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన అంగన్వాడి కేంద్రాల నిర్మాణ పనుల విషయంలో అధికారులను ఆరా తీయడం జరిగింది.జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్, జగిత్యాల, వెల్దుర్తి, తుంగూర్, రెచపల్లి గ్రామాల్లో పశు దవాఖానలు నూతన,అదనపు పనుల విషయంలో చర్చించడం జరిగింది. జగిత్యాల పట్టణ టిఆర్ నగర్‌లో 3 కోట్ల తో నిర్మిస్తున్న బాలసదన్ నిర్మాణ పనులను,అదనంగా ఉన్న 75లక్షల నిధులు పనుల సద్వినియోగంపై చర్చించడం జరిగింది .జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయిన సిఆర్ఆర్ నిధులు 30కోట్ల టెండర్ ప్రక్రియ, పనుల త్వరిత గతిన పూర్తి చేయడంపై చర్చించడం జరిగింది. జగిత్యాల మున్సిపల్‌లో 5కోట్ల నిధులు ఉండగా పనుల కేటాయింపుపై, పట్టణంలో పారిశుధ్యం,త్రాగు నీరు డంపింగ్ యార్డు విషయంలో చర్చించడం జరిగింది.డంపింగ్ యార్డు నిర్వహణ,తడి పొడి చెత్త నిర్వహణపై ప్రజలలో చైతన్య పరచడం,అమలు చేసే అవకాశం గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో ప్రమోద్, ఈఈ లక్ష్మణ్ రావు, జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్,కమిషనర్ స్పందన,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

**• పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**



**జగిత్యాల,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి కోరారు మల్యాల మండలం రాజారాం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపలకల నర్సింగ రావు పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరై వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని వారి కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ రావు 41 సంవత్సరాలు సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకుబంగారు బాటలు వేశారని ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేశారని వారు అన్నారు నర్సింగ్ రావు ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయ సింహ రావు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజ గోవింద్ రెడ్డి పిఆర్టియు టిఎస్ బాధ్యులు ఏవియన్ రాజు మల్లారెడ్డి వేణుగోపాలరావు జమీల్ మహేష్ భూపతి రావు విష్ణువర్ధన్ రెడ్డి కిషోర్ ప్రశాంత్ రెడ్డి రాజేందర్ రావు విజయ్ వెంకటరమణ దుబ్బయ్య సత్యనారాయణరావు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# పౌష్టికాహారం ప్రాముఖ్యత

కల్లూరు ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి): చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని చంద్రుపట్ల ఒకటవ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సిడిపిఓ





నిర్మల జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తినాలని సూచించారు. చిరుధాన్యాలు ఆవశ్యకత గురించి తెలియజేశారు. పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. లోప పోషణ లేకుండా చూడాలని పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే ఆరోగ్య లక్ష్మి భోజనం క్రమం తప్పకుండా తల్లులు పిల్లలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, పద్మ, యశోద, మంగమాని కృష్ణవేణి, లక్ష్మి ఆయాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ఘనంగా "ఆరోహన్" టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ఈ నెల 25వ తేదీన స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించనున్న టెక్నికల్ ఫెస్ట్




ఆరోహన్-2025 కు సంబంధించిన పోస్టర్ మరియు థీమ్ సాంగ్ను గురువారం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ప్రసంగిస్తూ విద్యార్థులకు విద్యతో పాటు వినోదం కూడా అందించాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని పేర్కొన్నారు. 'కల్పరల్' తో పాటుగా టెక్నికల్ ఈవెంట్లు ఏర్పాటు చేసామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. డ్యాన్స్, సాంగ్స్, స్కిట్స్, ఫ్లాష్ మబ్లతో పాటు ట్రెజర్ హంట్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, మీమ్ కంటెస్ట్ మరియు షార్ట్ ఫిల్మ్ లలో పోటీలను నిర్వహించినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాలలో నిర్వహించబోతున్న ఫెస్టు ఆరోహన్ అనే టైటిల్ను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు. పేరుకు తగ్గట్లుగా విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని అభిప్రాయపడ్డారు. ఫెస్ట్ స్వాగత కార్యక్రమం గురువారం కళాశాలలో నిర్వహించగా విద్యార్థులు, అధ్యాపకుల కోలాహలం మధ్య నృత్యాలతో ఆహ్లాదం పరికారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, డా॥ యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావుతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో



పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ మంత్రులు మహమూద్ అలీ, డాక్టర్ లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, అనిల్ జాదవ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేసిన పొదెం వీరయ్య

భద్రాచలం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :

రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, సభ్యులు పొదెం వీరయ్య భద్రాచలం పట్టణం ఎంపీ కాలనీ సన్నబియ్యం లబ్ధిదారుడు కొండా సతీష్ ఇంట్లో జిల్లాలోని ఎస్సీ సెల్ యూత్ కాంగ్రెస్ కిసాన్ సెల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి



సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యులను వివరాలు అడిగారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని చెప్పిన సతీష్ కుటుంబ సభ్యులు ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందుతున్నాయా అని సంక్షేమ పథకాల గురించి పొదెం వీరయ్య వారి నుంచి ఆరా తీశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తమకు ఎంతో ఉపయోగపడుతుందని కొండా సతీష్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం: జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ

### భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం

### నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. గురువారం ఇంచార్జ్ కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందన్నారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టతవస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల






అవగాహన సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ-సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడాప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడు తుందన్నారు. పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరఫున పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతోమంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా, గ్రామ పాలనా అధికారులను నియమించనున్నదని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఎంపిడివో ఎర్రయ్య, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఎస్ఎన్ఎల్ సలహా సంఘం సమావేశానికి హాజరు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) నల్లగొండ బిజినెస్ ఏరియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ రవిచంద్ర నల్లగొండ పానగల్ రోడ్డులో ఉన్న బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం జరిగిన టెలికాం సలహా సంఘం సమావేశానికి హాజరై సంస్థ పురోభివృద్ధికి పలు సూచనలు చేశారు, సలహాలిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు విశేష సేవలందిస్తున్నదన్నారు. అయితే, ఈ రంగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులను నిశితంగా గమనిస్తూ, పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ పోటీ ప్రపంచాన్ని తట్టుకుని ముమ్మందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మారుమూల ఏజెన్సీ, కొండ ప్రాంతాలకు వారికి కూడా సేవలను విస్తరించాల్సి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. వినియోగదారులకు సత్వరమే, ఎటువంటి అంతరాయం లేని మెరుగైన సేవలందించేందుకు అధికారులు, ఉద్యోగులు, క్షేత్ర స్థాయి సిబ్బంది మరింత కృషి చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సలహానిచ్చారు. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్




తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సమావేశం అనంతరం అధికారులు ఎంపీ వద్దిరాజుకు మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు, జ్ఞాపికను బహూకరించారు.

## నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై, చెత్త వేస్తే జరిమాన

### మున్సిపల్ అధికారులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని అక్షర్స్ స్కూల్ ముందర చెత్త వేసినందుకు గాను మున్సిపల్ అధికారులు 3000 జరిమానా విధించారు. జూబ్లీ క్లబ్ రోడ్లో పండ్ల వ్యాపారి రోడ్డు మీద పెట్టి పండ్లు అమ్ముతున్నందున వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బంది కలగడం





వలన ట్రాఫిక్ కి అంతరాయం అవుతుంది. అందువలన కలగడంతో మున్సిపల్ అధికారులు పండ్ల వ్యాపారికి 1000 జరిమానా విధించారు. అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది కలుగకేసే కార్యక్రమాలను ఉద్దేశించి రోడ్లపై ఎక్కడబడితే అక్కడ చెత్త వేసిన పండ్లు పెట్టి అమ్మకాలు అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని మున్సిపల్ అధికారులు తెలియజేశారు.

## విద్యార్థులకు యూనిఫామ్ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

### మొదటి జత యూనిఫామ్ స్టిచ్చింగ్ మే ఐదు వరకు పూర్తి చేయాలి

### అడిషనల్ కలెక్టర్ -విద్యా చందన.

పాల్వంచ(రూరల్), ఏప్రిల్ 17,ప్రజా జ్యోతి :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కేశవపురం, నాగారం, బూర్గంపహాడ్ మండలం లోని సారపాక స్టిచ్చింగ్ సెంటర్ లను తెలియజేశారు. ఈ సందర్భం లో జిల్లా విద్యా శాఖ కోఆర్డినేటర్ యస్ కె. సైదులు మాట్లాడుతూ 6,7తరగతులకు మంజూరైన నిక్కర్ క్లాత్ తో ముందుగా 7వ తరగతికి పాయింట్ కుట్టాలని, రెండవ జతకు వచ్చే క్లాత్





సందర్శించిన అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీ ) విద్యా చందన, ఎస్ హెచ్ జి టైలర్ లకు పలు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఒక జతకు వచ్చిన యూనిఫామ్ క్లాత్ తో వెంటనే కటింగ్, స్టిచ్చింగ్ ప్రారంభించాలని, పిల్లల వ్యక్తిగత కొలతలను రిజిస్టర్ లో నమోదు చేసుకొని, వాటి ఆధారంగా స్టిచ్చింగ్ చేయాలని సూచించారు. మొదటి జతను మే ఐదు వరకు పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తో పాటు, మొదటి జతకు రావాల్సిన బ్యాలన్స్ క్లాత్ తో 6వ తరగతికి పాయింట్ కుట్టాలని, 2025-26 సం. నకు కుట్టే యూనిఫామ్ లకు ఎటువంటి పట్టీలు, డిజైన్ లు లేకుండా సాధారణ మోడల్ లతో నిర్ణీత సమయం లో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భం లో డీఆర్పీ నాగజ్యోతి, ఎంఓడీఓ, జమలారెడ్డి, మెప్మా శ్రీ రామ్మూర్తి, ఏపీఎం రాంబాబు, నాగార్జున, సీసీ లు, ఎస్ హెచ్ జి టైలర్స్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

ఇల్లెందు, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగానే సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మండలంలోని రేపల్లెవాడ గ్రామపంచాయతీలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ



మేరకు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దొడ్డు వడ్లకు రూ. 2320 ఇస్తున్నట్లు, రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. పేదలకు, రైతాంగానికి మేలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి రూ. 2 లక్షల రుణమాఫీ తెలంగాణ ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. గతంలో పాలించిన ప్రభుత్వానికి రైతుల పట్ల, పేదల పట్ల చిత్తశుద్ధి లేదని టీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు పేదలను గాని రైతాంగాన్ని గాని, పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మహిళ నాయకులు బానోత్ శారద, పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పోలేపల్లి నాగేశ్వరరావు, నాయకులు తాటి భిక్షం, కిన్నెర నర్సయ్య, పోటు రవి, పల్లాల కొమరయ్య, బానోత్ జంకు, బింగి కృష్ణ, సోమ్లా, శ్రీరాములు, ముత్యాలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

### మినీ అంగన్వాడి కేంద్రకు పోషకారం సక్రమంగా అందించాలి

### డీపీవో వీ. చంద్రమౌళి

పాల్వంచ(రూరల్ ), ఏప్రిల్ 17,ప్రజా జ్యోతి :
పాల్వంచ మండలం, నాగారం బంజరగొండ, దంతల బోరా గ్రామపంచాయతీ పరిధిలోని కోయ గట్టు, ఎర్ర బోరు, గుత్తి కోయ ఆవాసాలను సందర్శించి చేతిపంపులు నిరంతరం పనిచేసేట్లు, సోలార్ మోటార్లను మరమ్మత్తులు చేసి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని డీపీవో వీ చంద్రమౌళి మిషన్ భగీరథ, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగినది. అదే విధంగా కోయగట్టు మినీ అంగన్వాడి కేంద్రమును సందర్శించి పిల్లలకు పోషకాహారం సక్రమంగా అందించాలని అంగన్వాడీ ఆయాకు తెలియజేయడమైనది పిల్లలు అంగన్వాడి కేంద్రముకు రోజు వచ్చేటట్లు తల్లిదండ్రులతో మాట్లాడి ఐదికి వచ్చేటట్లు చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. గ్రామస్తులు మాకు రోడ్డు %% విద్యుత్ సౌకర్యము మాకు కుల ధ్రువీకరణ పత్రములు ఇవ్వకపోవడం వలన మా పిల్లలు మధ్యలోనే బడి మానివేయడం జరుగుతుంది కావున కుల ధృవీకరణ పత్రములు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బొగ్గ నారాయణ, మిషన్ భగీరథ ఏఈ డి.మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ నారాయణ, దుర్గారావు పాల్గొన్నారు .





## నవ వధూవరులను ఆశీర్వాదం

కోడకండ్ల రూరల్, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి): మండలంలోని నిలిబండ తండా గ్రామ



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ధరావత్ కిష్టు కుమారుడు వివాహ రిసెప్షన్ విందుకు గురువారం పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.

### ఎంపీడీవో కిషన్.

రాయపర్తి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.

ఎంపీపీ ఎస్ రాయపర్తి పాఠశాలలో బడిబాట గ్రామ కార్యక్రమం ను రాయపర్తి ఎంపీడీవో కిషన్ రాయపర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం పీ పీ ఎస్ రాయపర్తి ప్రధానోపాధ్యాయులు సతీష్ ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం 2025 26 సంవత్సరానికి గాను బ్యానర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎంపిడిఓ కిషన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సుశిక్షితు లైన ఉ



పాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని బడిబాట కార్యక్రమంలో ఆవాస ప్రాంతంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలియజేయడం జరిగింది కాంప్లెక్స్ హెచ్ఎం మాట్లాడుతూ గురుకుల సీటు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బడిబాట కార్యక్రమంలో పిల్లలను చేర్పించాలని తెలపడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతూ 8 మంది విద్యార్థులు గురుకుల సీటు సాధించడం జరిగింది అని ఈ సీటు సాధించడంలో మా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలియజేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య రుచికరమైన భోజనం ఉచిత పార్టీ పుస్తకాల పంపిణీ ఉచిత వర్క్ బుక్స్ విశాలమైన ఆటస్థలం వి శాలమైన తరగతి గదులు ప్రతినెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహణ పిల్లల ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

## తొర్రూర్ వయా అన్నారం హైద్రాబాద్ బస్సు ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి

### – తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి

పర్వతగిరి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):

పర్వతగిరి, వర్ధన్నపేట మండలల కొన్ని గ్రామాల ప్రజల సౌకర్యార్థం తొర్రూర్ అన్నారం నుండి వర్ధన్నపేట మీదుగా వెళ్లే బస్సు ను ప్రముఖ యాత్ర స్థలం అన్నారం,




రావూరు, కొత్తూరు, ల్యాబర్తి, వర్ధన్నపేట, నందనం, జాఫర్ గడ్ నుండి హైద్రాబాద్ కు నడుపుతున్నట్టు తెలిపారు. ఈ బస్సు తొర్రూర్ బస్ స్టాండ్ నుండి మధ్యాహ్నం 12. 30 కు బయలు దేరి అన్నారం కు 1. 00 గంటలకు హైద్రాబాద్ కు సాయంత్రం 7. 00గంటలకు నైట్ హాల్ట్ అయి. తెల్లారి ఉదయం 5. 00 కు బయలు దేరి ఇదే రూట్ లో 12.00 కు తొర్రుర్ చేరుకుంటుందని తరుణ్ డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. ఈ రూట్ లో ప్రయాణికులు అదికంగా ప్రయాణం చేసి రూట్ ను కాపాడు కోవాలని కోరారు. వర్ధన్నపేట నుండి నెక్కొండ, నర్సంపేట వెళ్లే ప్రయాణికులు రావూరు లో దిగి తోరూర్ నుండి అన్నారం రావూరు మీదుగా వెళ్లే నర్సంపేట బస్సు లో వెళ్ళవచ్చు అని అన్నారు. ఆ రూట్ లో ప్రతి 20 నిముషాలకు ఒక బస్సు నడుస్తోదని తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి కి పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల నుండి వెళ్లే ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదములు తెలియజేసారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :

భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకళ్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహెూమాలు, నిత్యబలిహరణ, నిత్యపూజలు జరిపారు. కళ్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నాలుగున్నర దశాబ్దాల తరువాత..

### ఇంద్రవెల్లిలో స్వేచ్ఛా వాయువులు

### 35 ఏళ్లుగా నిషేధాజ్ఞల మధ్య అమరులకు నివాళి

### హాజరు కానున్న మంత్రి సీతక్క

### ఇంద్రవెల్లి ఘటన బాధిత కుటుంబాలకు రూ 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం

### సిఎం రేవంత్ రెడ్డి చొరవ తో అమరుల స్తూపానికి మహర్దశ

### ముస్తాబైన స్మారక స్థూపం

### సిఎం ఆదేశాల తో పూర్తి దశకు చేరుకున్న స్మృతి వణం

### ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా అధికారులు

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)

తుడుం మోతకు తరలివచ్చిన అడవిబిడ్డలపై పోలీసులు ఎ క్కుపెట్టిన తుపాకి తూటాలకు బలైన అడవిబిడ్డల త్యా గాల ను ఎట్టకేలకు రేవంత్ రెడ్డి స ర్కార్ గుర్తించింది. నాలు గున్న ర దశబ్దాల తరువాత మొదటి సారిగా ఇంద్రవెల్లి మృ తవీరు ల సంస్మరణ సభను అధికారి కంగా నిర్వహించేందు కు ఏ ర్పాట్లు చేస్తుంది.

ఈనెల 20న ఇంద్రవెల్లిలోని అమర వీరుల స్తూపం వద్ద సంస్మరణ సభ ని ర్వహించనున్నారు. మొదటి సారిగా అధికారికంగా నిర్వహి స్తున్న సభకు రాష్ట్ర మంత్రి సీ తక్క హాజరు కానున్నారు. ఈ సందర్భంగా జరిగే సభా ఏర్పా ట్లను అధికార యంత్రాంగం ముమ్మురం చేసింది. బుధవా రం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఒ ఖుష్బు గుప్తా, ఉట్నూర్ ఎఎస్పీకాజల్ సింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆ దివాసులు ఎదుర్కొంటున్న స మస్యలను ప్రభుత్వ దృష్టికి తీ సుకెళ్లేందు కు 1981 ఏప్రిల్ 20 న ఇంద్రవెల్లి లో అప్పటి పీపు ల్స్ వార్ అనుబంధ సంస్థ అ యిన గిరిజన రైతు కూలి సం ఘం ఇంద్రవెల్లి లో బహిరంగా సభ తలపెట్టింది. పోలీసులు సభకు అనుమతి ఇచ్చినట్టే ఇ చ్చి చివరి క్షణాలలో రద్దు చేసింది. సభ అనుమతి రద్దు వి షయం తెలియని ఆదివాసు లు తండోప తండాలుగా పెద్ద ఎత్తున ఇంద్రవెల్లి సభకు చేరు కొన్నారు. ఇంద్రవెల్లికి భారీ పో లీసు బాలగాలు సైతం చేరుకు న్నాయి. అదే సమయంలో ఆ దివాసులకు, పోలీసులకు మ ధ్య తోపులాట జరిగింది. ఒక పోలీసుకు గిరిజన మహిళ మ ధ్య మాటా మాటా పెరిగింది. మహిళకు పోలీసుకు మధ్య జరిగిన ఘర్షణలో పోలీసు కానిస్టేబుల్ గాయపడి ప్రాణాలు విడిచాడు. దీంతో రెచ్చిపోయి న పోలీసులు ఆది వాసులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అధి



కారిక లెక్కల ప్రకారం కేవలం 13 మంది ఆదివాసులు మర ణించారు. అనధికారిక లెక్కల ప్రకారం దాని సంఖ్య దాదాపు ఎక్కువగా ఉంది. ఈ ఘటన లో వందలాది మంది గాయప డ్డారు.

#### సంస్మరణ సభకు అడుగడు గునా ఆంక్షలు

ఇంద్రవెల్లి సంఘటనలో అసు వులు బాసిన ఇంద్రవెల్లి మృత వీరుల సంస్మరనార్థం ఇంద్రవెల్లి పొలిమేరల్లో 1983 లో గిరిజన రైతు కూలి సంఘం భారీ స్మారక స్తూపాన్ని నిర్మించింది. అదే సమయంలో అజ్ఞాతం జనజీవ న స్రవంతిలోకి ప్రజా గాయకు డు గద్దర్ ద్వారా అప్పటి పీపు ల్స్ వార్ అనుభంద సంస్థ అయిన గిరిజన రైతు కూలీ సం ఘం ఆధ్వర్యంలో భారీ బహి రంగ సభ నిర్వహించి స్థూపం ను ఆవిష్కరించారు. అప్పటి నుంచి ఎప్రిల్ 20న స్థూపం వద్ద అమర వీరుల సంస్మ రణ సభ నిర్వహించారు. అయితే ప్రజనీకం ఏప్రిల్ 20న ఎలాంటి సంస్మరణ సభ జరుపనీయ కుండా పోలీసులు ఆంక్షలు వి ధించారు. తీవ్ర నిర్భంధాన్ని అ మలు చేసేవారు. ఈ నేపథ్యం లో 1986లో గుర్తు తెలియని వ్యక్తులు స్తూపాన్ని డైనమెట్ల తో పేల్చి కూల్చేశారు. దీంతో ఆదివాసుల్లో తీవ్ర నిరాశా ని స్పృహలు పెరిగిపోయి ప్రభు త్వం పై తీవ్ర వ్యతిరేకత వ చ్చింది. స్థూపం పునః నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం పై ఒత్తి డి పెరిగింది. అప్పట్లోనే తెలు గుదేశం పార్టీ నుంచి బోథ్ ఎ మ్మెల్యే గా గెలిచిన గోడం రా మారావు ను కిడ్నాప్ చేసి స్థూ పం నిర్మించాలని పీపుల్స్ వార్ అనుభంద సంస్థ నేతలు డి మాండ్ చేశారు. స్థూపం పునర్ నిర్మాణం చేపట్టక పోతే తీవ్ర పరిణామాలు ఉ ంటాయని హె చ్చరిస్తూ గోడం రామారావు తో ప్రభుత్వం కు సందేశం పం పారు. ఈ నేపథ్యంలో 1987 లో ఆలంపల్లి మందుపాతర సంఘటన జరిగింది. ఈ ఘట నలో పలువురు పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. వెంట నే ఈ సంఘటన స్థలాన్ని సంద ర్శించిన అప్పటి దివంగత ము ఖ్యమంత్రి ఎన్టీఆర్ ఇక్కడ నెల కొని ఉన్న పరిస్థితులను ఆరా తీసి అడవి బిడ్డల్లో నెలకొని ఉ న్న నిరాశా నిస్పృహలను గమ నించారు. ఇంద్ర వెల్లి స్తూపాన్ని పునర్మించాలని ఆదేశించారు. వెనుక బడిన ఆదిలాబాద్ జి ల్లాను ఆదర్శ జిల్లాగా ప్రకటిం చారు. గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారు. నిరుద్యోగ ఆదివాసీ యు వతకు ఉద్యోగాలు ప్రకటించా రు. అయినా కూడా ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ సభ కు ఆంక్షలు యధావిధిగా కొన సాగాయి.

#### ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవి ర్భావంతో స్వేచ్ఛ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవి ర్భావంతో కొద్దిగా



ప్రజలకు స్వే చ్ఛ లభించింది. కొత్త గా ఏర్పడి న తెలంగాణా ప్రభుత్వం ఇంద్రవెల్లి లో ఆంక్షలను సడలించింది. అమర వీరులకు నివాళులు అర్పించేందుకు ఆదివాసుల కు అవకాశం ఇచ్చింది. కొన్ని ఆంక్ష లు సడలించి స్తూపం వద్ద నివాళులు అర్పించేందుకు ఆ దివాసుల కు స్వేచ్ఛ నిచ్చింది.

#### రేవంత్ రెడ్డి చొరవ తో అమరు ల స్తూపం కు మహర్దశ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తో ఇంద్రవెల్లి అమర వీరుల స్తూపం కు మహర్దశ వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇంద్రవెల్లి స్థూపం వద్ద స్మృతి వణం నిర్మించి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతామని ఇచ్చిన హామీ మేరకు అధికారం లోకి వచ్చిన వెంటనే రేవంత్ రెడ్డి ఆ పనులకు శ్రీకారం చుట్టారు. ఇంద్రవెల్లి స్థూపాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటికే కోటి రూపాయల వ్యయంతో స్తూపం చుట్టూ ప్రహరి గోడ నిర్మించారు. స్తూ పం పరిసరాలను అందంగా తీర్చి దిద్దారు. రాబోయే రోజు ల్లో పర్యాటక కేంద్రంగా తీర్చి ది ద్దేందుకు ప్రణాళికలు రూపొం దించారు.

#### ఇంద్రవెల్లి అమర వీరుల కు టుంబాలకు ఆర్థిక సహాయం

ఆనాడు ఇంద్రవెల్లి సంఘటన లో అమరులైన కుటుంబాల ను ఆదుకొనున్నారు. ఇప్పటికే వారికి భూమి, ఇల్లు మంజూ రు చేశారు. ఒక్కో కుటుంబానికి రూ 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అం దించాలని నిర్ణయించారు. అం దుకు ఏర్పాట్లు కూడా చేశారు.

#### పకడ్బందీగా అమరవీరుల సంస్మరణ సభ ఏర్పాట్లు..

ఈ నెల 20న ఇంద్రవెల్లి మండ ల కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ సభ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వ హించాలని అధికారులకు జి ల్లా కలెక్టర్ రాజార్షి ఆదేశించా రు. బుధవారం ఇంద్రవెల్లి అమ రవీరుల స్తూపం వద్ద సభ ఏ ర్పాట్లను ఐటీడీఏ పీవో ఖు ష్బూ గుప్తా తో కలసి పరిశీ లించారు. సభకు వచ్చే ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంస్మరణ సభ కు జిల్లా ఇన్చార్జి మంత్రి సీత క్క హాజరు కానున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఉట్నూ ర్ ఏ ఎస్పి కాజల్ సింగ్, చైర్మన్ నాగోరావ్ పలువురు ఆదివాసి సర్మెడీలు, నాయకులున్నారు.

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి నూతన కోర్టు

### –అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించిన న్యాయమూర్తులు

హుజూర్ నగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):

హుజూర్ నగర్ కు నూతనంగా మంజూరి అయిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును గురువారం హైకోర్టు న్యాయమూర్తి, సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి రాధా రాణి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ సుజన లతో కలిసి ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో పెండింగ్ కేసుల సంఖ్య అధికంగా ఉందని కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించడానికి నూతన కోర్టులను మంజూరి చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి పదే పదే విన్నవించగా ఆయన అభ్యర్థన మేరకు నూతన కోర్టును మంజూరు చేసామని తెలిపారు. ఈ కోర్టును ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి నూతన కోర్టు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె ఆకాంక్షించారు. నూతన కోర్టును ప్రారంభిస్తే తప్ప జడ్జి ని కేటాయించడం సాధ్యం కాదని అందువల్ల ఈ కోర్టును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నూతన కోర్టుల సముదాయాన్ని అలాగే న్యాయమూర్తుల వసతి గృహాల నిర్మాణాల కొరకు బార్ అసోసియేషన్ సభ్యులు రాంరెడ్డి ఆధ్వర్యంలో నిరంతర కృషి చేసి ప్రభుత్వం నుండి నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయింపు చేసుకోవడం సంతోషదాయకమన్నారు. సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్ లక్ష్మణ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ న్యాయవాదుల చిరకాల వాంఛ ఈ నూతన కోర్టు ప్రారంభోత్సవంతో నెరవేరినట్లుగా భావిస్తున్నానన్నారు. పాలకీడు, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలోని క్రిమినల్ కేసులు ఆయా మండలాలలోని సివిల్ కేసులు మొత్తం 3067 కేసులను నూతన కోర్టుకు కేటాయించామని ఆ కేసులను నూతన కోర్టులో విచారించనున్నట్లు ఆయన తెలిపారు. న్యాయమూర్తుల ఎంపిక కొరకు పరీక్షలు రాసిన అభ్యర్థులలో అనుకున్న స్థాయిలో న్యాయమూర్తులుగా సెలెక్ట్ కాకపోవడం మూలంగా ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయలేక పోతున్నామన్నారు. న్యాయవాదులు పోటీ పరీక్షలలో పాల్గొని కష్టపడి చదివి న్యాయమూర్తులుగా ఎంపిక అయినట్లయితే న్యాయమూర్తుల కొరత తీరుతుందని అందుకు హుజూర్ నగర్ న్యాయవాదులు కృషి చేయాలని ఆయన కోరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 29 మంది న్యాయమూర్తులు ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చాలా కోర్టులలో న్యాయమూర్తుల కొరత మూలంగా న్యాయమూర్తులు లేక ఖాళీగా ఉన్న న్యాయస్థానాలకు న్యాయమూర్తులను భర్తీ చేయలేకపోతున్నామన్నారు. బార్



అసోసియేషన్ అధ్యక్షుడు విన్నపం మేరకు త్వరలోనే నూతన కోర్టుకు న్యాయమూర్తిని కేటాయించడానికి ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. జస్టిస్ సుజన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా 8000 కేసులు మాత్రమే పెండింగ్ లో ఉండగా ఒక్క హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 8500 కేసులు పెండింగ్ లో ఉండటం ఆశ్చర్యపరిచిందన్నారు. పెండింగ్ కేసుల భారాన్ని పరిగణలోకి తీసుకొని బార్ అసోసియేషన్ విన్నపం మేరకు నూతన కోర్టును మంజూరు చేసామని తెలిపారు. ఈ న్యాయస్థానానికి న్యాయమూర్తిని త్వరలోనే కేటాయించడానికి ప్రయత్నిస్తామన్నారు. అంతకుముందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి 4 ఎకరాల స్థలాన్ని కేటాయింపు చేయించుకున్నామని ఆ స్థలంలో న్యాయస్థానాల సముదాయంతో పాటుగా 8 కోర్టులకు సరిపోను న్యాయస్థానాల సముదాయం, న్యాయమూర్తుల వసతి గృహాల నిర్మాణానికి హైకోర్టు న్యాయమూర్తులు అనుమతులు జారీ చేయాలని అలాగే నూతన కోర్టుకు సాధ్యమైనంత త్వరలో న్యాయమూర్తిని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. 8500 కేసులు పెండింగ్ లో ఉండటం, జూనియర్ సివిల్ జడ్జి ట్రైనింగ్ లో వెళ్లడంతో కోదాడ కోర్టుకు వెళ్ళవలసి వస్తుందని తద్వారా న్యాయవాదులు కక్షిదారులు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారని దానిని దృష్టిలో ఉంచుకొని నూతన కోర్టుకు న్యాయమూర్తిని కేటాయించినట్లయితే కక్షిదారులకు న్యాయవాదులకు సులభతరంగా ఉంటుందని అందువల్ల వెంటనే న్యాయమూర్తిని కేటాయించాలని అభ్యర్థించారు. సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ మాట్లాడుతూ హుజూర్ నగర్ న్యాయవాదుల అభ్యర్థన మేరకు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరీ చేయడం పట్ల హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ తో పాటు పలువురు న్యాయమూర్తులను గజమాలలు, శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించి వారికి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జీలు జిట్టా శ్యాం కుమార్, సురేష్, పర్వీన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య శ్రీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు గవర్నమెంట్ లీడర్లు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ, పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా ఆటోడ్రైవర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలి

### –ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :

పాత తరం గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలు, 150 ఏళ్ల ముందువారి జీవనశైలి కట్టుబాట్లు నేటితరానికి తెలియచేసేలా ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా ఆటోడ్రైవర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఆటో రిక్షా యూనియన్ నాయకులు, డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీవో మాట్లాడుతూ భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే భక్తులు, పర్యాటకులు





తప్పకుండా పర్ణశాల, పాపికొండలు చూడటానికి వెళ్లేముందు గిరిజన సంప్రదాయాలతో నెలకొల్పిన ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా వారికి వివరించాలన్నారు. ట్రైబల్ మ్యూజియంలో పాతతరం కళాఖండాలతో పాటు వ్యవసాయ పద్ధతులు, గిరిజన వంటకాలు, పాతకాలపు ఇండ్లు, వెదురుతో తయారుచేసిన వివిధ కల్చర్ కు సంబంధించి బొమ్మలు, పెయింటింగ్ చిత్రాలు ఉంటాయని, గిరిజన కల్చర్ అంతరించిపోకుండా ముందుతరానికి తెలిసేలా అన్ని మౌలిక వసతులతో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా చొరవ చూపాలన్నారు. ఆటోడ్రైవర్లు ఇది గురుతర బాధ్యతగా భావించి –భక్తులు, పర్యాటకులకు సందర్శనీయ స్థలాలో ట్రైబల్ మ్యూజియం కూడా చూపించి గిరిజన సంస్కృతిని చాటి చెప్పాలన్నారు. అనంతరం గిరిజన మ్యూజియం వాల్ పోస్టర్లు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజు, ఏవో సున్నం రాంబాబు, ట్రాఫిక్ ఎస్సై మధు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి, ఐటీడీఏ యూనిట్ అధికారులు, ఆటోడ్రైవర్లు, యూనియన్ బాధ్యులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

భద్రాచలం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :

భద్రాచలం పట్టణంలోని ఆయుష్ నర్సింగ్ హెూం ఆసుపత్రి ఆవరణలో నర్సింగ్ విద్యార్థినులకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్నిమాపకశాఖ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి చర్యలు చేపట్టాలి... ఎలా వ్యవహరించాలో మాక్రెల్ ద్వారా చేసి చూపించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఎంతో ఓర్పు, సహనంతో వాటిని నివారించేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967